RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 140 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం - 11 జులై - 2026 | వెల రూ. 5 /-

40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌లో భారత ప్రధాని...

మోదీకి ఘనస్వాగతం

»2

కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని తప్పుబట్టడం సరికాదు - ఈటల

- నాకు తెలంగాణే మొదటి ప్రాధాన్యం.. ఆ తర్వాతే పార్టీ అన్న ఈటల
- ప్రభుత్వం వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని తప్పుబట్టడం దుర్మార్గమని కాంగ్రెస్‌పై విమర్శలు
- కాళేశ్వరం వల్లే ఉత్తర తెలంగాణలో రెండు పంటలు సాధ్యమయ్యాయని వ్యాఖ్య

2

హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే

పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం : మహేశ్ గౌడ్

- పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్ రావు కుంగిపోయే ప్రాజెక్టులు కట్టారన్న మహేశ్ గౌడ్
- ఇప్పుడు ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని వ్యాఖ్య
- ఈటల బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా ఉందని ఎద్దేవా

2

వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో "రైతు ఆశీర్వాద సభ"
- ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- హాజరైన ఉపముఖ్యమంత్రి, శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, మంత్రులు

నేటి శుభోదయ, ఖమ్మం :
2023 జూలై లో పొంగులేటి చేరిక సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఉప్పెనలా వచ్చి బీఆరెస్ ను బొంద పెట్టారు, సరిగ్గా ఇప్పుడు అదే జూలై లో బీఆరెస్ ను మళ్లీ మొలకెత్త నివ్వమని చింతకాని సభకు వేలాదిగా తరలి వచ్చిన మీకు అభినందనలు అంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 2023 లో ప్రభుత్వ ఏర్పాటు నుంచి ప్రతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించి, పాపాల భైరవున్ని ఫామ్ హౌస్ లోనే బంధీ చేశారు.జరగబోయే కురుక్షేత్రంలో కౌరవ కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించరు. వచ్చే సాధారణ ఎన్నికలు 2028 డిసెంబరులో జరగవు. 2029 మే లేదా జూన్ మాసంలో జరుగుతాయి. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు 26 కు పెరుగుతాయి. 119 అసెంబ్లీ స్థానాలు 182 కు పెరుగుతాయి.36 నెలల ముందుగానే వచ్చే ఎన్నికల ఫలితాల జోస్యం చెబుతున్నా.182 అసెంబ్లీ స్థానాల్లో 117 సీట్లు గెలిచి రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. భద్రాచలం రాములవారి మీద ఆన. ఇది ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల మాట. రాస్కో చంద్ర శేఖర్ రావు, నీ దొంగ సర్వేలు చేసే దొంగ ఏజెన్సీలు గుర్తు పెట్టుకోండి. ఈ మాట కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తాం అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతీ సందర్భంలో ప్రజా ప్రభుత్వం రైతులను ఆదుకుంటోంది.ఒకరిపై ఒకరికి నమ్మకం లేదు. ఒకే ఇంట్లో రెండు గుంపులు. ఒకరిపై ఒకరు పోటీగా ఒకాయన కన్నెపల్లికి పోయి పంపులు ఆన్ చేయాలంటాడు. ఒకసారి మేడిగడ్డ కుంగితేనే ఇంత నష్టం జరిగింది. మళ్లీ నీళ్లు నింపితే భద్రాచలం రాముడు మునుగుతాడు. ఖమ్మం జిల్లాలో 44 ఊర్లు కొట్టుకు పోయాయి దుర్మార్గుడా.నీ దుష్ట రాజకీయాల కోసం మేడిగడ్డ నింపాలా అని అడిగితే సమాధానం లేదు.రేవంత్ రెడ్డి సర్వేలో కాంగ్రెస్ ఓడిపోతుందని దుష్ప్రచారానికి దిగారు. ఎన్నికలు ఎప్పుడో తెలియకుండా, రిజర్వేషన్లు ఎలా మారుతాయో తెలియకుండా ఎవరైనా సర్వేలు చేస్తారా, గెలుపు ఓటములు నిర్ణయిస్తారా? జూబ్లీహిల్స్ లో ఇలాగే చెబితే జనం బీఆరెస్ ను బండకేసి కొట్టారు. బ్యాడుమేళం బ్యాచ్ లా బీఆరెస్ సర్వేల బ్యాచ్ తయారైంది. బీజేపీ లోకి వెళ్ళనని హరీష్ రావును కెసీఆర్ పై ఒట్టేసి చెప్పమను అని సవాల్ చేశారు. నువ్వు ఎక్కడుంటావో తెలియదు. మీ బావ ఎటు పోతాడో తెలియదు.బీఆరెస్ ను బీజేపీ లో విలీనం చేస్తారని నీ సొంత చెల్లెలే చెబుతోంది. ఆంధ్ర కాంట్రాక్టర్లు బీఆరెస్ కి వందల కోట్లు ఇచ్చారని నీ సొంత చెల్లే చెప్పింది.బీఆరెస్ అమలు చేసిన షాది ముబారక్, రైతు బందు పథకాలను మేం కొనసాగించడం లేదా? ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం. రైతు భరోసా 12 వేలకు పెంచాం, రైతు రుణమాఫీ చేసి రుణవిముక్తులను చేశాం. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ నుంచి 26 పార్లమెంట్ స్థానాలకు 20 పార్లమెంట్ స్థానాలు గెలిపిద్దాం. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం. భట్టి కోరికమేరకు మధిరకు ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తాం. ఔర్ ఏక్ బారా, కాంగ్రెస్ సర్కార్ అంటూ ప్రతిజ్ఞ చేయించారు.

'తెలుగు వర్సిటీలో' గిరిజన మ్యూజియం రగడ

కొనసాగుతున్న విద్యార్థుల నిరసన

- గిరిజన మ్యూజియం ఏర్పాటు ప్రతిపాదనపై తెలుగు వర్సిటీలో ఆందోళనలు
- వర్సిటీ గ్రౌండ్ ఫ్లోర్‌ను ప్రైవేట్ ట్రస్ట్‌కు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థులు
- ఈ నిర్ణయంతో 650 మంది విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన

నేటి శుభోదయ, హైదరాబాద్ : హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల నిరసనలు కొనసాగుతున్నాయి. వర్సిటీ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌ను 'ఆది ధ్వని' ట్రస్ట్‌కు గిరిజన కళల మ్యూజియం, పరిశోధన కేంద్రం ఏర్పాటు నిమిత్తం కేటాయించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళనలు శుక్రవారం నాటికి పదో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ప్రస్తుతం కింది అంతస్తులో విద్యాభ్యాసం చేస్తున్న సుమారు 650 మంది విద్యార్థుల తరగతులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము గిరిజన సంస్కృతి పరిరక్షణకు వ్యతిరేకం కాదని, అయితే ఒక ప్రభుత్వ విశ్వ విద్యాలయం అవసరాలను పక్కనబెట్టి ప్రైవేట్ ట్రస్ట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం..

»2

గంజాయి, అమ్మాయి గొడవ

- యువకుడిని కొట్టి చంపిన స్నేహితులు

నేటి శుభోదయ, హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివార్లలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గంజా యి లావాదేవీలు, ఓ యువతి విషయంలో తలెత్తిన వి వాదం కారణంగా స్నేహితులే ఓ యువకుడిని కిరాత కంగా కొట్టి చంపారు. పోలీసుల కథనం ప్రకారం, పసుమాముల గ్రామానికి చెందిన నిషాని సుహాస్ (22) గంజాయికి బానిసవడంతో పాటు, ఆ వ్యసనం కోసం గంజాయి విక్రయాలకు కూడా పాల్పడేవాడు. ఈ క్రమంలో తన స్నేహితుడి ఫోన్ నుంచి ఇన్‌స్టా గ్రామ్‌లో ఓ యువతికి అసభ్యకర సందేశాలు పంప డం, అనుచితంగా ప్రవర్తించడంతో వివాదం మొదలైంది. ఆ యువతి.. సుహాస్ స్నేహితుల్లో ఒకరికి గాళ్ ఫ్రెండ్. దీనికి తోడు గంజాయి విక్రయాలకు సంబంధించిన పాత నగదు గొడవలు కూడా తోడయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున నిందితులు సుహాస్‌ను ఇంటి నుంచి బయటకు పిలిచారు. గ్రామ శివార్లలోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి వి చక్షణారహితంగా దాడి చేశారు. వారి నుంచి తప్పించుకునేందుకు సుహాస్ సుమారు అర కిలోమీటరు మేర పరుగెత్తినప్పటికీ, నిందితులు వెంబడించి పట్టుకు న్నారు. మర్మావయవాలపై సహా శరీరమంతా తీవ్రం గా కొట్టడంతో సుహాస్ మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని పెద్ద అంబర్‌పేట్-పసుమాముల రహదారిలోని శ్మశాన వాటిక సమీపంలో గల సిమెంట్ బెంచీ పై పడేసి వెళ్లారు.

ఐదు రోజులకే కరిగిపోయిన అమర్‌నాథ్ మంచు లింగం.. భక్తుల్లో తీవ్ర నిరాశ!

- 90 శాతానికిపైగా కరిగిపోయిన మంచు లింగం
- హిమాలయాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం
- పర్యావరణ పరిరక్షణపై మొదలైన జాతీయ చర్చ
- రికార్డు స్థాయిలో పెరిగిన భక్తుల సంఖ్య

»2



నార్సింగిలో సోలార్ సైక్లింగ్ ట్రాక్ కొంతమేర తొలగింపు!

- నార్సింగి వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఈ చర్య చేపట్టినట్లు వెల్లడి
- ప్రపంచ స్థాయి వసతులను దెబ్బతీయడమేనని సైక్లిస్టుల ఆవేదన
- ట్రాక్ పూర్తిగా అందుబాటులోనే ఉందని చెబుతున్న హెచ్ఎండీఏ
- వాహనాలకు ప్రాధాన్యత ఇస్తూ సైక్లింగ్ ట్రాక్‌లను పాడుచేస్తున్నారని విమర్శలు

»2

'తెలుగు వర్సిటీలో' గిరిజన మ్యూజియం రగడ

మొదటిపేజీ తరువాయి..

సరికాదని వారు స్పష్టం చేశారు. "ప్రస్తుతం 650 మంది విద్యార్థులు చదువుకుంటున్న తరగతి గదులనే ఖాళీ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది" అని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.ఏ. శ్రీనివాసన్ పేర్కొన్నారు. బాచుపల్లిలో నూతన ప్రాంగణం ప్రారంభమైనప్పటికీ, అక్కడ ఆడిటోరియం, సెమినార్ హాళ్లు వంటి కీలక వసతులు లేకపోవడంతో నాంపల్లి ప్రాంగణంలోనే పలు విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వివాదాస్పదంగా మారిన కింది అంతస్తులో తరగతి గదులతో పాటు, వైస్-ఛాన్సలర్ కార్యాలయం, ఆడిటోరియం, చిత్రవాణి స్టూడియో కూడా ఉన్నాయి. రిటైర్డ్ ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు నేతృత్వంలోని 'ఆది ధ్వని' ట్రస్ట్, విద్యార్థులకు గిరిజన కళలపై అవగాహన కల్పించేందుకు మ్యూజియం ఏర్పాటు చేయాలని సంకల్పించింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనూ ఇలాంటి ప్రతిపాదనే రాగా, అక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మ్యూజియం ఏర్పాటు కోసం సచివాలయం సమీపంలోని బూర్గుల రామకృష్ణారావు భవన్ లేదా పబ్లిక్ గార్డెన్స్‌లోని లలిత కళా తోరణం వంటి ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించాలని అధ్యాపక బృందం సూచిస్తోంది.

హరీశ్ రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం : మహేశ్ గౌడ్

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రతిపక్షాలపై విమర్శల జడివాన కురిపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి కుంగిపోయే ప్రాజెక్టులు కట్టిన మీరు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గడువులు విధించడం హాస్యాస్పదమని మహేశ్ గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మార్క్ అభివృద్ధి చూసి ఆయనకు మిట్టమధ్యాహ్నమే చుక్కలు కనిపిస్తున్నాయన్నారు. హరీశ్ రావు ఒకవేళ కాంగ్రెస్‌లోకి వస్తానంటే... తమ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో (పీఏసీ) చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్లు ఎలా జమ అయ్యాయో చెప్పాలని నిలదీశారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉండి నీళ్ల దోపిడీని ప్రశ్నించని ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్... ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ ఏమైందని ప్రశ్నించారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

నార్సింగిలో సోలార్ సైక్లింగ్ ట్రాక్ కొంతమేర తొలగింపు!

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ నగరానికే తలమానికంగా నిలిచిన సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్‌లో కొంత భాగాన్ని అధికారులు తొలగించారు. నార్సింగి మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఈ ట్రాక్‌లోని సుమారు 34 మీటర్ల మేర భాగాన్ని తొలగించినట్లు సమాచారం. వాహన దారుల సౌకర్యార్థం ఇక్కడ నూతనంగా యూ-టర్న్ ఏర్పాటు చేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, అధికారుల చర్యపై సైక్లిస్టులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి దాదాపు రూ. 93 కోట్ల భారీ వ్యయంతో 23 కిలోమీటర్ల మేర ఈ ట్రాక్‌ను నిర్మించారు. ట్రాఫిక్ పోలీసుల సిఫార్సుల మేరకే ఈ మార్పులు చేపట్టినట్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) స్పష్టం చేశాయి. ప్రస్తుతం సైక్లిస్టులు ఆ ప్రాంతంలో అట్-గ్రేడ్ క్రాసింగ్ ద్వారా ప్రయాణించవచ్చని, దీనివల్ల ట్రాక్ వినియోగానికి ఎలాంటి ఆటంకం కలగదని అధికారులు వివరణ ఇచ్చారు. కాగా, అధికారుల నిర్ణయంపై సైక్లిస్టుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ సైకిల్ మేయర్‌గా గుర్తింపు పొందిన ఎస్. సెల్వన్ ఈ చర్యను తీవ్రంగా తప్పుపట్టారు. "ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను క్రమంగా నాశనం చేస్తున్నారు. వాహనాల కోసం ఎంత స్థలం కేటాయించినా సరిపోదు, చివరికి సైకిల్ ట్రాక్‌లనే దెబ్బతీస్తున్నారు" అని ఆయన 'ఎక్స్' వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. మన సైకిల్ ట్రాక్‌ను చూసి దేశ, విదేశాల్లోని అనేక నగరాలు స్ఫూర్తి పొందాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

చర్లపల్లి జైలు నుంచి బండి భగీరథ్ విడుదల

నేటి శుభోదయ, హైదరాబాద్ : పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో బండి భగీరథ్ చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి శుక్రవారం మధ్యాహ్నం విడుదలయ్యారు. హైకోర్టు ఉత్తర్వుల కాపీలు జైలు అధికారులకు అందిన అనంతరం అన్ని న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేసి ఆయన్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జైలు వద్దకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు, సన్నిహితులు చేరుకుని భగీరథ్‌కు స్వాగతం పలికారు. బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ హైకోర్టు పలు కీలక షరతులు విధించింది. దర్యాప్తు అధికారులకు పూర్తిగా సహకరించాలని, సాక్షులను లేదా ఫిర్యాదుదారులను ఎలాంటి ప్రభావానికి గురిచేయరాదని స్పష్టం చేసింది. అలాగే విచారణకు అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

40 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌లో భారత ప్రధాని.. - మోదీకి ఘనస్వాగతం

మొదటిపేజీ తరువాయి.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఈరోజు న్యూజిలాండ్‌లో అడుగుపెట్టారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా పర్యటనలను ముగించుకుని ఆయన శుక్రవారం ఆక్లాండ్‌కు చేరుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల విరామం తర్వాత న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న తొలి భారత ప్రధానిగా మోదీ నిలిచారు. ఆక్లాండ్ విమానాశ్రయంలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టఫర్ లక్సన్ స్వయంగా మోదీకి సాదర స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో ప్రధాని మోదీ, లక్సన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఈ భేటీలో ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవలే పురోగతి సాధించిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల నేపథ్యంలో ఈ పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో భాగంగా మోదీ ప్రవాస భారతీయులను ఉద్దేశించి కూడా ప్రసంగించనున్నారు. భారత్ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ', 'మహాసాగర్' విజన్‌ను బలోపేతం చేయడంతో పాటు, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ ప్రాంతం పట్ల తమ నిబద్ధతను ఈ పర్యటన పునరుద్ఘాటిస్తుందని మోదీ తన పర్యటనకు ముందు ఒక ప్రకటనలో తెలిపారు. 2025 మార్చిలో లక్సన్ జరిపిన భారత పర్యటనతో వచ్చిన సానుకూలతను ఈ పర్యటన మరింత ముందుకు తీసుకెళుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్రధాని మోదీ రక్షణ, సముద్ర సహకారాన్ని పెంపొందించుకోవడంతో పాటు, భారత్‌కు యురేనియం సరఫరాకు వీలు కల్పించే కీలకమైన పౌర అణు ఇంధన ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతకుముందు ఇండోనేషియా పర్యటనలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత వంటి అంశాలపై పలు కీలక ఒప్పందాలు చేసుకున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని తప్పుబట్టడం సరికాదు - ఈటల

మొదటిపేజీ తరువాయి..

ప్రజల ప్రయోజనాల విషయంలో తనకు తెలంగాణే మొదటి ప్రాధాన్యమని, ఆ తర్వాతే పార్టీ, వ్యక్తిగత అంశాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తాను ఎవరో చెప్పినట్లు మాట్లాడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. సాగునీటి నిర్వహణ, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి నీరు వస్తున్నప్పటికీ ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఈటల ఆరోపించారు. వర్షాకాలంలోనూ సాగునీరు అందక రైతులు కష్టాలు పడుతున్నారని, ముఖ్యంగా ఎస్ఆర్ఎస్పీ కాల్వల కింద బోర్లు, బావులు లేకుండా వ్యవసాయం చేయడం సాధ్యం కాదని చెప్పారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, ఆత్మగౌరవం కోసమే జరిగిందని ఈటల గుర్తు చేశారు. రాజకీయాలు, సిద్ధాంతాలు వేరైనా మూలాలను మరచిపోవద్దన్నారు. కాళేశ్వరం కంటే ముందే వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జలయజ్ఞం ద్వారా ప్రాణహిత జలాలను తీసుకురావాలనే ప్రణాళిక రూపొందిందని, శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు వంటి ప్రాజెక్టులకు అప్పుడే శ్రీకారం చుట్టారని వివరించారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టును అభివృద్ధి చేసి ఎల్లంపల్లికి నీటిని తరలించే వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రస్తుతం మిడ్ మానేరు ప్రాజెక్టులో ఉన్న 29 టీఎంసీల నీరు కూడా ఆ ప్రాజెక్టుల ద్వారానే వచ్చిందన్నారు. కాళేశ్వరం వల్లే హుజూరాబాద్‌తో పాటు కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రెండు పంటలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్లు, డిజైన్ మార్పులపై తాను మాట్లాడడం లేదని, కానీ మొత్తం ప్రాజెక్టునే తప్పుపట్టడం సరికాదని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రాజెక్టు పరిధిలోని దెబ్బతిన్న నిర్మాణాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే రాష్ట్రం తీవ్ర కరవును ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఐదు రోజులకే కరిగిపోయిన అమర్‌నాథ్ మంచు లింగం..? - భక్తుల్లో తీవ్ర నిరాశ!

మొదటిపేజీ తరువాయి.. శతాబ్దాలుగా కోట్ల మంది హిందువులు అత్యంత పవిత్రంగా పూజించే అమర్‌నాథ్ గుహలోని సహజసిద్ధ మంచు లింగం (బాబా బర్ఫానీ) యాత్ర ప్రారంభమైన కేవలం ఐదు రోజుల్లోనే 90 శాతానికి పైగా కరిగిపోవడం కలకలం రేపుతోంది. ఈ నెల 3న ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్రకు భక్తులు రికార్డు స్థాయిలో తరలివచ్చారు. అయితే, యాత్ర మొదలైన మొదటి వారంలోనే మంచు లింగం దాదాపు అదృశ్యమవడంతో దర్శనానికి వస్తున్న భక్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ మార్పుపై పీడీపీ నాయకురాలు ఇల్తిజా ముఫ్తీ సామాజిక మాధ్యమ వేదికగా ఆందోళన వ్యక్తం చేస్తూ, గుహ పరిసరాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రోజుకు కేవలం 10,000 మంది భక్తులను మాత్రమే అనుమతించాలనే నిబంధన ఉన్నప్పటికీ, మొదటి నాలుగు రోజుల్లోనే ఏకంగా 93,000 మందికి పైగా భక్తులు గుహను సందర్శించారు. అధికారిక నమోదు లేకుండా వస్తున్న వేలాది మంది అదనపు భక్తుల వల్ల అక్కడి మౌలిక వసతులపై, పర్యావరణంపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా ఆందోళన వ్యక్తం చేశారు. అమర్‌నాథ్ మంచు లింగం ఇంత వేగంగా కరిగిపోవడానికి గ్లోబల్ వార్మింగ్ (భూతాపం), మానవ కార్యకలాపాలే ప్రధాన కారణాలని శాస్త్రవేత్తలు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. సముద్ర మట్టానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ గుహ పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. గతంలో 2018, 2020, 2022 సంవత్సరాల్లోనూ మంచు లింగం త్వరగా కరిగినప్పటికీ.. ఈసారి కేవలం ఐదు రోజుల్లోనే కరిగిపోవడం పర్యావరణ విపత్తుకు అద్దం పడుతోంది. గుహకు సమీపంలో రోడ్ల వెడల్పు, భారీ యంత్రాల వాడకం, హెలికాప్టర్ల రాకపోకలు, ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్ట్, భక్తుల శరీరం నుండి వెలువడే వేడి గుహ లోపలి వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పవిత్రమైన ఈ ఆధ్యాత్మిక యాత్రను భక్తులకు అందుబాటులో ఉంచుతూనే, హిమాలయాల సున్నితమైన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి తక్షణమే శాస్త్రీయ అధ్యయనం జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ జనసేనలో కొత్త జోష్.. పవన్ సమక్షంలో పార్టీలోకి భారీగా చేరికలు

- తెలంగాణ జనసేనలోకి పలువురు ప్రముఖుల చేరిక
- పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న నేతలు
- పార్టీలో చేరిన తెలంగాణ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ రవీందర్

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా జనసేన పార్టీ కీలక అడుగులు వేస్తోంది. శుక్రవారం హైదరాబాద్‌లో రాజకీయ, విద్య, కార్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జనసేనలో చేరిన వారిలో తెలంగాణ యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి. రవీందర్ ముఖ్యులు. వీరితో పాటు ప్రజారాజ్యం పార్టీ మాజీ నేత, నిజామాబాద్‌కు చెందిన మీసాల శ్రీనివాస్ రావు, ట్రేడ్ యూనియన్ నేత దేవరకొండ రామ్మోహన్ రావు, హైకోర్టు న్యాయవాది మైదంశెట్టి రవివర్మ, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బి. రవీందర్ గౌడ్ తదితరులు పార్టీలో చేరారు. వీరితో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు బత్తిని సత్యనారాయణ గౌడ్, ఆరే మహేందర్, వైద్య రంగ నిపుణులు డాక్టర్ బండారు రాజ్‌కుమార్, డాక్టర్ ఎడ్ల సాయి కృష్ణప్రియ కూడా జనసేనలో చేరారు. పవన్ కల్యాణ్ నాయకత్వం, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు ఈ సందర్భంగా వెల్లడించారు. త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు, 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ జనసేన పోటీ చేస్తుందని పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ఠం చేసే వ్యూహంలో భాగంగా ఈ చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షుడు బి. మహేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్, తెలంగాణ ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

సర్ కార్యక్రమంలో పాల్గొన్న కర్నాటి కృష్ణ

ఖమ్మం, నేటి శుభోదయ :
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం ఖమ్మం లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఫామ్ ఎనుమరేషన్ ప్రక్రియను శుక్రవారం వన్ టౌన్ పరిధిలోని 16 , 19, 41వ డివిజన్స్ నందు 1 టౌన్ సమన్వయ కమిటీ సభ్యులు కర్నాటి కృష్ణ, ఖమర్, షేక్ మక్బూల్, పల్లా రోజ్ లీన తో కలిసి పర్యటించి బిఆర్ ఎస్ పార్టీ బిఎల్ఏ లను కలిసి సమీక్షించి, ఈ రోజు వరకు సర్ కార్యక్రమంలో డివిజన్స్ ఓటర్స్ వద్ద నుండి తీసుకొన్న ఎమ్యూరేషన్ ఫామ్స్ వివరాలు , ఇప్పటి వరకు ఆన్ లైన అయిన వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం డివిజన్స్ లోని కొంత మంది ఓటర్స్ ఇండ్లకు వెళ్ళి వారితో కూడ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో

డివిజన్ నాయకులు పాల్గొనడం జరిగింది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ తుమ్మల యుగంధర్

ఖమ్మం, నేటి శుభోదయ :
టీజీఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఖమ్మం జిల్లా చైర్మన్ మెరుగు రవీంద్రనాథ్ కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించడానికి విచ్చేసిన ప్రముఖ నాయకులు డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన తేనీటి విందులో యుగంధర్ పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మాజీ తాజా కార్పొరేటర్ రాపర్తి శరత్, కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, ఉపేందర్ రెడ్డి, శ్రీ బేబీ, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బోడ వీరన్న తదితరులు ఉన్నారు. అనంతరం

యుగంధర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ నాథ్ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఉపసహరించుకోవాలి

-ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, పిడిఎస్ యు, పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

ఖమ్మం, నేటి శుభోదయ :
ప్రభుత్వ విద్య మసకబారుతుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని,ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో ఒక వెలుగు వెలిగిన ప్రభుత్వ పాఠశాలలు నేడు వెలవెలబోతున్నాయని, విద్యార్థులు బడిబాట పట్టాలంటే సమస్యల పరిష్కారమే మార్గమని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఉపసహరించుకోవాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాల కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల చేపట్టిన బంద్ లో భాగంగా ఖమ్మం జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ అనుబంధ పీజీ కళాశాల నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక వసతులు కల్పన లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయితే విద్యార్థి లు తీవ్ర ఇబ్బందులుకు గురికావాల్సి వస్తుందని, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులపై ఉందన్నారు. గత పదేళ్లుగా ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం, ప్రైవేట్ విద్యాసంస్థలను నియంత్రించకపోవడంతో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి, ఉపాధ్యాయ మరియు లెక్చరర్స్ నియామకాలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలని అయన అన్నారు.గత ప్రభుత్వం ఏదైతే విద్యార్థి వ్యతిరేక విధానాల అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాల్ని అనుసరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్య రంగానికి ఒరిగిందేమీ లేదని ఆయన విమర్శించారు ప్రభుత్వం కొలువుదీరి 3, సంవత్సరాలు కావస్తున్న ప్పటికి కనీసం విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించక పోవడం అంత్యంత బాధాకరమని వారు అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం , ప్రభుత్వ విద్య రంగంపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలను కళాశాలను ఆధునికరించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు శిథిలావస్థకు చేరుకున్న భవనాలు స్థానంలో సొంత భవనాలు నిర్మించి గురుకుల సంక్షేమ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారుప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10, వేల కోట్ల పైచిలుకు పెండింగ్ బకాయలను తక్షణ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈ బంద్ కు సహకరించిన విద్యార్థి, విద్యార్థిని తల్లిదండ్రులకు, మేధావులకు, ప్రజాతంత్ర వాదులకు ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గోపి, పవన్, వెంకట్, గాంధీ, శ్రీకాంత్, లోకేష్, త్రినాధ్, సుశాంత్, శ్యామ్, భరత్, మనోజ్, మురళి, సాదిక్, హరి, అవనిక, శ్రామిక తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సేవకురాలు కానపురం రాజాగంగు హఠాన్మరణం..

విషాదం లో గ్రామం

నిజామాబాద్, నేటి శుభోదయ :
సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, నిస్వార్థ సేవలు అందించిన గ్రామ సేవకురాలు కానపురం రాజాగంగు నిన్న ఉదయం 3.గంటలకు హఠాన్మరణం చెందారు. ఆమె అకస్మాత్తుగా నిద్రలోనే మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.కానపురం రాజా గంగు గత పది సంవత్సరాలనుండి గ్రామ పంచాయతీ సపాయి సేవకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా స్పందించడంలో ఆమె ఎప్పుడూ ముందుండేవారు. నిత్యం చిరునవ్వుతో కనిపిస్తూ, అందరితో ఆప్యాయంగా మాట్లాడే ఆమె.. ఇలా హఠాత్తుగా అనంత లోకాలకు వెళ్లిపోవడాన్ని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.ఆమె మరణవార్త తెలియగానే గ్రామ పెద్దలు, తోటి సిబ్బంది, మరియు స్థానిక ప్రజలు ఆమె నివాసానికి

చేరుకుని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, గ్రామం ఒక మంచి సేవకురాలిని కోల్పోయిందని తోటి సిబ్బంది కన్నీటిపర్యంతమయ్యారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని గ్రామస్తులు కోరుతున్నారు

కేటీఆర్ ను కలిసిన ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్, నేటి శుభోదయ :
బీఆర్ఎస్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులైన సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శుక్రవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు కేటీఆర్ పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు

నిజామాబాద్, నేటి శుభోదయ :
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం చిమన్పల్లి గ్రామంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.5 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతిరెడ్డి శుక్రవారం ప్రొసీడింగ్ పత్రాన్ని గ్రామ సర్పంచ్ కల్లెం నర్సయ్య, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి సర్పంచ్, ఉప సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందులాల్, రాజారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు

జర్నలిస్టులకు ఆర్టీసీ చార్జీల భారం...

భద్రాచలం డిపో మేనేజర్కు టి డబ్ల్యూ జె ఎఫ్ వినతి.

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం సేవలందిస్తున్న జర్నలిస్తులపై ఆర్టీసీ బస్సు చార్జీల భారం తీవ్రంగా పడుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ (డిఎం) కు సంఘం ప్రతినిధులు వినతిపత్రాన్ని సమర్పించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రవికుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్తులు డిఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. రాయితీ పేరుతో అదనపు వసూళ్లు గత ఎన్నో ఏళ్లుగా జర్నలిస్తులకు ఆర్టీసీ బస్సుల్లో ఒకటో వంతు (1/3) రాయితీ సౌకర్యం అందుతోంది. అయితే, గత కొంతకాలంగా 1/3 చార్జీల పేరుతో ఏకంగా 50% శాతం వరకు చార్జీలను వసూలు చేస్తున్నారని జర్నలిస్తులు ఆరోపిస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందుల్లో విలేకరులు:
నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరించే జర్నలిస్తులకు ఈ పెరిగిన చార్జీలు తీవ్ర ఆర్థిక భారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసేవలో నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్తుల ఆర్థిక పరిస్థితిని గమనించి, నిబంధనల ప్రకారం దక్కాల్సిన అసలైన రాయితీని వర్తింపజేయాలి. పెంచిన చార్జీల భారం నుండి జర్నలిస్తులను మినహాయించాలి."జర్నలిస్తుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా నాయకులు సహాయ కార్యదర్శి సంపత్ రెడ్డి. జిల్లా కమిటీ సభ్యులు పుష్పగిరి. డివిజన్ నాయకులు. సాయి కౌశిక్. సుధీర్ కుమార్, జీవన్ శివకుమార్, యాకూబ్ పాషా పాల్గొన్నారు

అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల లక్ష్యం -కూనమనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :
దేశంలో అంతరాలు లేని సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల ఏకైక లక్ష్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు అన్నారు. దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, అరాచక పాలన కొనసాగుతోందని ఆయన విమర్శించారు. దేశ ప్రజల సంక్షేమం, ఉపాధి, విద్య, వైద్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రజల ప్రయోజనాల కంటే హిందుత్వ ఎజెండా అమలుకే ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో అనేక దేశాలు కమ్యూనిజం సిద్ధాంతం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. సమ సమాజ స్థాపన కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందని, పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటా లకైనా కమ్యూనిస్టులు సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. పేదల భూములను లాక్కోవడం అన్యాయమని, అలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మని హెచ్చరించారు.దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులేనని కూనమ నేని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వర్లు తోపాటు తదితరులు పాల్గొన్నారు

సదాశివపేటలో బంద్ విజయవంతం

సంగారెడ్డి, నేటి శుభోదయ :
విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ డిమాండ్విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి–యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపేటలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను ప్రభుత్వం కట్టడి చేయాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు అందించలేని దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మండల విద్యాధికారులు (ఎంఈవోలు), జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవోలు) వంటి కీలక పోస్టులు కూడా ఖాళీగా ఉండడం వల్ల విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని అన్నారు. వెంటనే అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, పట్టణ నాయకులు శ్రీకాంత్, నవీన్, రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై సిరికొండ తహశీల్దార్ సూచన

నిజామాబాద్ , నేటి శుభోదయ :
సిరికొండ తహశీల్దార్ రవీందర్ రావును ఈరోజు రావుట్ల గ్రామ వీడీసీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.తహశీల్దార్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియను త్వరగా సాగడానికి గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు. అత్తారింటికి కొత్తగా వచ్చిన కోడల వివరాలు సైతం సక్రమంగా నమోదు చేయడంతోపాటు వారి తల్లిదండ్రుల చిరునామా రాయాల న్నారు. కమిటీ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు

మహతి ఆరె కు జాన్సన్ అండ్ జాన్సన్ మెడిసిన్ రీసెర్చ్ అవార్డు

ఖమ్మం, నేటి శుభోదయ :
ఖమ్మంకు చెందిన యువ శాస్త్రవేత్త మహతి ఆరె కు అమెరికాలోని సుప్రసిద్ధ 'జాన్సన్ అండ్ జాన్సన్' సంస్థ అందజేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన "2025 ఇన్నోవేటివ్ మెడిసిన్ డెవలప్మెంట్ అవార్డు" ను గురువారం అందుకున్నారు. బయో ఫార్మాస్యూటికల్ రంగంలో వినూత్న ఆవిష్కరణలు చేసే సంస్థలకు, శాస్త్రవేత్తలకు అందించే ఈ అవార్డును గురువారం ఆమెకు అందజేశారు.ఫిలడెల్ఫియాలోని జాన్సన్ అండ్ జాన్సన్ సంస్థ పరిశోధన విభాగంలో సైంటిస్ట్గా పని చేస్తున్న మహతితో పాటు, ఆమె సహ పరిశోధక బృంద సభ్యులు వూసుక్ చోయ్, టున్ లియూ, చోల్సోన్ టిలెగనోవా, కియన్ జావో ఆడమ్ జ్వోలాక్ తో కలిసి 'మల్టీ స్పెసిఫిక్ యాంటీబాడీల' కోసం 'ప్రో అలా టెక్నాలజీ' ని అభివృద్ధి చేశారు. ఈ విశిష్ట ఆవిష్కరణకు గాను జాన్సన్ అండ్ జాన్సన్ ఇన్నోవేటివ్ మెడిసిన్ ఆర్అండ్డీ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డా. జాన్ లీడ్ ఈ అవార్డుతో పాటు రెండు వేల డాలర్ల ప్రైజ్ మనీని ప్రదానం చేశారు. పురోగమిస్తున్న దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టడానికి మెరుగైన ఔషధాల అభివృద్ధిలో చేసిన విశిష్టమైన శాస్త్రీయ కృషికి ఆయన ఈ పరిశోధక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మహతి మాట్లాడుతూ తమ పరిశోధక బృందం అభివృద్ధి చేసిన 'ప్రోలైన్ – టు అండ్ అలాలైన్ ' అనేది ఒక అత్యాధునిక యాంటీబాడీ ఇంజనీరింగ్ సాంకేతికత అని తెలిపారు. ఇది శరీరంలోని సహజ యాంటీబాడీ ప్రక్రియను అనుసరిస్తూ, కొత్త ప్రొటీన్ ఫోల్డింగ్ విధానాన్ని ఉపయోగిస్తుందని ఆమె వివరించారు.మహతి మాతృమూర్తిడా. ఎం. సునంద స్థానిక ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాల జువాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్గా విధులు నిర్వహిస్తున్నారు. మహతి సాధించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహమ్మద్ జాకీరుల్లా, వైస్ ప్రిన్సిపాల్స్, ఏఎల్ఎన్ శాస్త్రి, డా. శ్రీనివాస్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి వివిధ

విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ మహతికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

పోలీసు బాస్ అంటే రోహిత్ రాజే

- **వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి**
- **సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలి**
- **లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

ఖమ్మం, నేటి శుభోదయ : పోలీసు బాస్ అంటే రోహిత్ రాజే అని చెప్పకతప్పదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచనలు చేశారు. సీఐఈఆర్ పోర్టల్ వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రాపర్టీని పరిశీలించి వాటి భద్రత,నిర్వాహన పై అధికారులకు పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సైలు అఖిల, రాజమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధనలో నేటితరం యువత

-డివైఎఫ్ఐ యాచారం అధ్యక్ష కార్యదర్శులు కొండ్రు భాస్కర్ ఆలంపల్లి జంగయ్య

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :
యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి యువత భగత్ సింగ్ ఆశయ సాధన కోసం నేటితరం యువత ముందుకు రావాలి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆలంపల్లి జంగయ్య ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగామాట్లాడుతూ, చిన్న వయసులోనే స్వసంత్ర ఉద్యమంలో పాల్గొని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువతకు పిలుపునివ్వడం జరిగింది భగత్ సింగ్ నిరంతరం అధ్యయనం చేయడం ద్వారానే ఆలోచన శక్తి మెరుగవుతుందని కాబట్టి యువత ఎక్కువ సమయం అధ్యనానికి కేటాయించాలని అన్నారు అదేవిధంగా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు ప్రతి గ్రామంలో విజ్ఞాన కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ యువత తమ

హక్కులను సాధించుకోవడం కోసం ఉద్యమించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొండ్రు భాస్కర్ సిఐటి మండల కన్వీనర్ చందు నాయక్ఉపాధ్యక్షులు గణేష్ జంగయ్య ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఎస్ భాస్కర్ కుమార్ శ్రీరాములు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గ నుంచి 60 వేల మంది
-ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా, నేటి శుభోదయ : చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గ నుంచి 60 వేల మంది తరలి వెళ్ళినట్లు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు .ఈ సందర్భంగా వైరాలో బస్సులను ఎమ్మెల్యే రామదాసు నాయక్ శుక్రవారం సూడ చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, హస్తకాల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్ తో కలిసి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాసు నాయక్ మాట్లాడుతూ రైతు కోసం రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రైతులుఎక్కడ ఇబ్బంది పడకుండా అన్ని విధాల ఆదుకునేఅందుకే ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఏ, రైతు కూడా ఎక్కడ కష్టపడ కుండా చూడడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఆశీర్వాద సభకు వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి 60000 మంది తరలి వెళ్ళినారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మార్కెట్ చైర్మన్ గంగారావు,కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,ఏదునురి సీతారాములు, దాసరి దానియేలు ,పమ్మి అశోక్ ,చెరుకూరి కిరణ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ,మగడాల మంజుల, వీరంశెట్టి సీతారాములు, వడ్డే నారాయణ మల్లు రామకృష్ణ , జవ్వాజి నాగరాజు, తోటకూర శ్రీకాంత్ తదిత రులు పాల్గొన్నారు

జర్నలిస్టులకు పూర్తిగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి: టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి

వరంగల్, నేటి శుభోదయ :
తెలంగాణ జర్నలిస్టులకు టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో పూర్తి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎలక్ట్రాన్ మీడియా,ప్రింట్ మీడియా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్ బోట్ల స్వామి దాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం 10న రాష్ట్రవ్యాప్తంగా "జర్నలిస్టుల వినతులు" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్ కు శుక్రవారం హనుమకొండ రీజిన్ కార్యాలయంలో ఆర్టీసీ అధికారికి జర్నలిస్టులు కలసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..ప్రస్తుతం ఉచిత ప్రయాణం అందుబాటులో లేనప్పటికీ, ప్రభుత్వం కల్పించిన అక్రిడిటేషన్ కార్డుల ఆధారంగా జర్నలిస్టులకు ప్రత్యేక రాయితీ బస్సు పాసులు జారీ అవుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రభుత్వం జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సు చార్జీల్లో మూడోవంతు రాయితీ ప్రకటించినప్పటికీ, టోల్ ఫీజు, సర్వీస్ చార్జీల పేరుతో ఆర్టీసీ దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ,ఆర్టీసీ చార్జీలలో 1/3 మూడోవంతు రాయితీ కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకూ పూర్తిగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని విజయ్ కుమార్,స్వామి దాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు బొడిగె మల్లేశం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆడుప నర్సింగరావు, డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్లి రాజేందర్, సహాయ కార్యదర్శి రాంపెల్లి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పెండెల శ్రీనివాస్,గణిపాక అనిల్, విలేకర్లు ఆకుల అశోక్, నాడెం యుగంధర్, ఉప్పు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

జనాభా పెరుగుదల- వనరుల సద్వినియోగం
-విజ్ఞాన్ లో ప్రపంచ జనాభా దినోత్సవం

ఖమ్మం, నేటి శుభోదయ :
పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వనరుల సమీకరణ, వాటి గరిష్ట ఉపయోగం పట్ల దృష్టి సారించాలని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక విజ్ఞాన్ విద్యాలయం లో శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించిన 'ప్రపంచ జనాభాదినోత్సవ' అవగాహనా సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా పట్ల ప్రపంచదే శాలు దృష్టి కేంద్రీకరించటానికిగాను ఐక్యరాజ్య సమితి 1989 లో జూలై 11 ను 'ప్రపంచ జనాభా దినోత్సవం' గా ప్రకటించి నట్లు తెలిపారు. సగటు ఆయుర్దాయం పెరగటం, వైద్యరంగం పురోగతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రగతి, పోషకాహార లభ్యత, అంటురోగాల నిర్మూలన వంటి అంశాలు జనాభా పెరుగుదల రేటు స్థిరంగా కొనసాగుతున్నదని తెలుపుతూ జనాభాకు తగ్గట్టు ఉపాధి అవకాశాలను సృష్టించటం, సహజ వనరులను గరిష్టంగా సద్వినియోగం చేసుకోవటం, మహిళల్లో విద్యావ్యాప్తి, వందశాతం అక్షరాస్యత సాధించటం, కాలుష్యర హిత పరిసరాలు, యువతలో నైపుణ్యాలు పెంచటం, 'వ్యక్తి' కేంద్రంగా ప్రణాళికలు రచించి అమలు చేయటం వంటి బహుముఖ కార్యక్రమాల ద్వారా జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే విపరిణామాలు సమర్థవంతంగా ఎదుర్కోగలమని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ స్పష్టంచేశారు. ఈ కార్య క్రమానికి విచ్చేసి విద్యార్థులకు జనాభా దినోత్సవం పట్ల చక్కని అవగాహన కల్పించిన ఆయనకు విద్యాలయం ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి ధన్యవాదాలు తెలియజేశారు.

రైతు ఆశీర్వాద మహాసభకు భారీగా తరలిన రైతులు, కాంగ్రెస్ శ్రేణులు

మధిర టౌన్, నేటి శుభోదయ :
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'రైతు ఆశీర్వాద మహాసభ'లో పాల్గొనేందుకు మధిర మున్సిపాలిటీ పరిధిలో రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున చింతకాని మండలంలో జగ న్నాధపురానికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన బస్సులను మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడు తున్న పథకాలు,రైతు ఆశీర్వాద సభ ప్రాముఖ్యతను వివరించారు.రై తులందరూ ఐక్యంగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకా లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,రాధా కుమార్,సురేష్,గుర్రం మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్పల్లి అస్బెస్టర్స్ కాలనీలో ఇష్టారాజ్యంగా అనుమతులకు మించి అంతస్తుల నిర్మాణం

కూకట్పల్లి, నేటి శుభోదయ :
కూకట్పల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నారెడ్డి నగర్,అస్బెస్టర్స్ కాలనీలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. భవన నిర్మాణ నిబంధనలను తుంగలో తొక్కుతూ, అనుమతులకు మించి అదనపు అంతస్తులను నిర్మిస్తున్నా సంబంధిత అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండ టంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికా రుల కంటిముందే ఈ అక్రమ దందా సాగుతున్నా, వారు కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'మామూళ్ల' హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.నిబంధనలు బూడిదలో పోసిన పన్నీరే..అస్బెస్టర్స్ కాలనీలో జరుగుతున్న నిర్మాణాల్లో కనీస నియమ నిబంధనలు పాటించడం లేదు. మున్సిపల్ చట్టం ప్రకారం భవనానికి ఇరువైపులా వదలాల్సిన సెట్‌బ్యాక్ (ఖాళీ స్థలం) వదలకుండా పిల్లర్లు లేపుతున్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటించ కుండా, ఎలాంటి ఇంజనీరింగ్ పర్యవేక్షణ లేకుండా నిర్మిస్తున్న ఈ భవనాల వల్ల భవిష్యత్తులో పక్కనే ఉన్న ఇళ్లకు, రాకపోకలు సాగించే ప్రజలకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.అధికారుల అలసత్వం.. అనుమానాలకు తావు!సాధారణ ప్రజలు చిన్న ఇల్లు కట్టుకోవాలన్నా ముప్పతిప్పలు పెట్టే టౌన్ ప్లానింగ్ అధికారులు.. అస్బెస్టర్స్ కాలనీలో ఇంత బహి రంగంగా నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు, అధికారులకు మధ్య ఉన్న "అండర్‌స్టాండింగ్" వల్లే నోటీసులు ఇవ్వడానికి కూడా అధికారులు వెనుకాడుతు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని, నిబంధనలు ఉల్లంఘించిన భవనాలను తక్షణమే కూల్చివేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంద్రనగర్ తండా స్కూల్‌లో DLPO తనిఖీ

నిజామాబాద్ , నేటి శుభోదయ :
ధర్పల్లి పరిధి ఇంద్రనగర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గుడి తండా ప్రైమరీ స్కూల్‌లో పంచాయతీరాజ్ స్పెషల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో మారుతి అకస్మాత్తుగా తనిఖీ చేశారు.పిల్లలకు అందిస్తున్న రాగిజావ, కోడిగుడ్ల మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే స్కూల్ ప్రహరీ, వంటగదిపై గురించి ప్రిన్సిపల్ అడగగా వెంటనే అధికారులకు కాల్ చేసి చెప్పారు. ఈ కార్యక మంలో హెచ్ఎం లక్షి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి న్యూస్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం.

శేరిలింగంపల్లి, నేటి శుభోదయ : ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మరియు ప్రసాద్ వారి సతీమణి శ్రీమతి దోనేపూడి రమాదేవి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ , పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ, మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ ల చేతుల మీదగా ఏ జి న్యూస్ ఛానల్ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో అతిథులుగా ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, శ్రీను చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి , శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వెంకట వరుణ్ కుమార్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఏ జి న్యూస్ ఛానల్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది, మన శేరిలింగంపల్లి లో ఉన్న సమస్యలు మా దృష్టికి తీసుకువచ్చి దాని తాలూకా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు చేరువే చేసేలా ఉండాలని ఏ జి న్యూస్ ఛానల్ యాజమాన్యానికి తెలియజేయడం జరిగినది. అలాగే ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎన్యూమరేషన్ ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ పరిశీలన

నిజామాబాద్ , నేటి శుభోదయ :

ధర్పల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎన్యూమరేషన్ ఫారాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నింపే ప్రక్రియ కొనసాగుతోందని సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ తెలిపారు.గ్రామ కార్యదర్శి, సిబ్బంది స్వయంగా ప్రజలకు సహకరిస్తూ ఫారాలను నింపుతున్నారని పేర్కొన్నారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన పత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ ఎన్యూమరేషన్ ఫారాల నమోదు పూర్తి చేసుకోవాలన్నారు.

మధిరలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

మధిర, నేటి శుభోదయ :

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మధిర పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్లో జూనియర్ కళాశాలలు పాలిటెక్నిక్ కళాశాల విద్యాసంస్థల బంద్ ఏఐఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గం సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టినట్టు వివరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ఫ్ నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ నాయకులు నాగ శేషు, మధిర మండల నాయకులు పవన్, సాయి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ ప్రశాంతం

ఖమ్మం, నేటి శుభోదయ :

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎదులాపురం, జలగం నగర్, నాయుడుపేటతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల వద్ద ఏఐఎస్ఎఫ్ సంఘం యువకులు బంద్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం వంటి అంశాలపై నినాదాలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు మెడకంటి అభిరామ్ రెడ్డి, సంఘం నాయకుడు జిల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషణ

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఎమ్మార్పీఎస్, మాదిగ దండోరా నేతల డిమాండ్
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు

చిన్నంబావి, నేటి శుభోదయ :

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామ శివారులో ఓ దళిత యువకుడిపై కులం పేరుతో దూషించి, దాడికి యత్నించిన నిందితులను వెంటనే అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, మాదిగ దండోరా నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై గురువారం చిన్నంబావి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశమయ్యారు. అంతకుముందు వనపర్తి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు కొప్పునూర్ గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం... గత నెల 20వ తేదీ రాత్రి చిన్నంబావి నుంచి కొప్పునూర్ గ్రామానికి వస్తున్న తగరం వెంకటస్వామి అనే యువకుడిని కొప్పునూర్ శివారులోని అంగడి స్వామిరెడ్డి బావి సమీపంలో అదే గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి, పశుల భరత్ యాదవ్ అడ్డుకున్నారు. మద్యం మత్తులో ఉన్న వారు యువకుడిని కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషించి, దాడికి యత్నించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు మాట్లాడుతూ.. దళితులపై ఇలాంటి దాడులు రాజ్యాంగ విరుద్ధమని, సమాజంలో ఎదుగుతున్న దళితులను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు తరలించాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిపాలనాధికారి, జిల్లా పోలీసు ప్రధానాధికారి, ఆర్డీఓ, తహసీల్దార్ తదితర అధికారులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పాలని, గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. న్యాయం జరిగే వరకు బాధితులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేనని రమేష్ మాదిగ, కొప్పునూర్ గ్రామ అధ్యక్షుడు తగరం గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి...

- జూలై 24లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 24వ తేదీలోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం న్యూఢిల్లీ నుంచి ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్షించారు. జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఓటరు జాబితాను నవీకరించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి భారత పౌరుడు, సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసితుడై, చట్టపరంగా అనర్హుడు కాకపోతే ఓటరుగా నమోదు చేసుకునే హక్కు ఉందన్నారు.ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పనితీరు, ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేసి, డిజిటలైజేషన్ ప్రక్రియను ఈ నెల 24లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి నిర్దేశిత గడువులో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించిన వారందరి పేర్లను ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చుతామని, సరైన విచారణ లేకుండా ఏ ఓటరు పేరునూ జాబితా నుంచి తొలగించరాదని స్పష్టం చేశారు. దరఖాస్తులపై విచారణ అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకుంటామని, తుది జాబితాపై అభ్యంతరాలుంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల క్రమ బద్ధీకరణలో భాగంగా ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.6 శాతం, డిజిటలైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తయిందన్నారు. మిగిలిన ఫారాల పంపిణీని శుక్రవారంతో పూర్తి చేసి, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇల్లందు ఈఆర్వో రవీంద్రనాథ్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, మణుగూరు తహసీల్దార్ నరేష్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రంగప్రసాద్, డీఎంఎల్‌టీ సాయికృష్ణ, పినపాక ఎన్నికల డీటీ అనూష, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్

మంథని, నేటి శుభోదయ :

రాష్ట్ర వ్యాప్త వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం మంథని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల బంద్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం బ్రష్టు పట్టిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల లకు కుదించాలని ఆలోచన మానుకోవాలని ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు రెండు జతల యూనిఫాం పాఠ్యపుస్తకాలు అందించాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మున్నా సంస్థలకు కాకుండా మహిళా సంఘాలు అప్పగించి వారితోనే నిర్వహించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఎంఈఓ, డిఈఓ మరియు లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యాపారం అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యా హక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి జీవో నెంబర్ 7,8,9 లను రద్దు చేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా తెరిచిన పుస్తకాలు యూనిఫామ్ నోట్ బుక్స్ విక్రయ కేంద్రాలను వెంటనే మూసివేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని అద్దె భవనాలలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు గురుకులాలకు హాస్టల్లకు పక్కా భవనాల నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, నాయకులు తిరుపతి, రాకేష్,అవినాష్, సాయి, సుమన్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ ఆదర్శ పాఠశాలలో ఉచిత ఆన్‌లైన్ తరగతులు

నిజామాబాద్ , నేటి శుభోదయ

సిరికొండలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో విద్యార్థుల కోసం ఫిజిక్స్ వాలా (PW), ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత ఆన్‌లైన్ తరగతులు ప్రారంభమయ్యాయి.6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులతో పాటు, ప్రత్యేకంగా 9–12 తరగతుల విద్యార్థులకు ఐఐటీ , నీట్ , EAPSET , CLAT వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించను

న్నారు. వీటితో పాటు సైన్స్, గణితం తదితర సబ్జెక్టుల్లో కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది.ఈ అద్భుతమైన అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

సీనియర్ జర్నలిస్ట్ దంపతుల షష్టిపూర్తి జన్మదిన వేడుకలో

-జర్నలిస్టులు,తె.ఉద్యమకారులు

వరంగల్, నేటి శుభోదయ :

షష్టిపూర్తి మరియు పుట్టినరోజు జరుపుకుంటున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల సుభాషిణి విజయ్ కుమార్ దంపతులకు వరంగల్ తూర్పు జర్నలిస్టులు, మరియు తెలంగాణ ఉద్యమకారుల వరంగల్ కమిటీ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.వరంగల్ నగరంలోని రంగంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల సుభాషిణి విజయ్ కుమార్ దంపతులు శుక్రవారం క్రిస్టియన్ సంప్రదాయంలో పద్ధతిలో వేడుకలు నిర్వహించారు.వారు 60 ఏళ్ళు పూర్తి చేసుకుని 61వ సంవత్సరంలోకి ప్రవేశించే దంపతులకు షష్టిపూర్తి మరియు జన్మదిన వేడుకల సందర్భంగా వరంగల్ ములుగు రోడ్డు జంక్షన్ లో గల విస్టా మినీ ఫంక్షన్ హాల్ నందు వేడుకలలో వరంగల్ జర్నలిస్టులు మరియు తెలంగాణ ఉద్యమకారులు విచ్చేసి సుభాషిణి విజయ్ కుమార్ దంపతులను ఆశీర్వదించారు.షష్టిపూర్తి దంపతులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, మరియు కుటుంబ సభ్యులందరి ఆప్యాయతలతో మీరు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆ భగవంతుడిని మనసారా ప్రార్థిస్తూ.వారి జీవితంలో 60 వసంతాలు పూర్తి చేసుకుని, మరో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్న మీకు ఈ 'షష్టిపూర్తి' వేడుకలు,.60 ఏళ్ల పాటు కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, జీవితంలో అన్ని అనుభవాలను చూసినందుకు భగవంతుని ఆశీస్సులు ప్రసాదించాలని కోరారు.ఈ వేడుకలలో వరంగల్ సినియర్ జర్నలిస్టులు,బొట్ల స్వామి దాస్,వెల్ది రాజేందర్, పెండెల శ్రీనివాస్,గడిపే మల్లేష్, తెలంగాణా ఉద్యమకారుల సంఘం నాయకులు,రాంపెల్లి శ్రీనివాస చారి, కొడారి రవి,పోలేపాక ప్రశాంత్,బొలిశెట్టి అశోక్, తుమ్మ హరీష్, పాల్గొన్నారు.

రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన
కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కామేపల్లి, నేటి శుభోదయ :

సీఎం రేవంత్ రెడ్డిరైతు ఆశీర్వాద సభకు కామేపల్లి మండలం నుండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య ఆధ్వర్యంలో కామేపల్లి మండలం నుండి 73 బస్సులలో, కార్లలో, ఆటోలు ట్రాలీలలో దాదాపు 5,000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకాని మండలం జగన్నాధపురం లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తరలించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, గార్లచే15 రోజుల ముందు నుండి సన్నాహక సభలు, కాంగ్రెస్ పార్టీ హయాంలో రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారాలు నిర్వహించి సమావేశాలు పెట్టించడం జరిగిందని, అందుకే భారీ ఎత్తున శ్రేణుల కదలిక జరిగిందని, మరొకసారి కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని రుజువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఏఈవోలు, ఏపిఎం వెలుగు అధికారులు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, సర్పంచ్ ధరావత అనురాధ,మాజీ ఎంపీపీ సరిరాం నాయక్, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మొగిలి శ్రీను, మేకపోతుల సాయన్న, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు, పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు, మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సిబ్బంది అధికారులు, మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మట్టేవాడ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ నిర్వహిస్తున్న డీసీపీ దారా కవిత

వరంగల్ , నేటి శుభోదయ :

వరంగల్ నగరంలోని మట్టేవాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించిన దారా కవిత మరియు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత శుక్రవారం మట్టేవాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆమె, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను, శాంతిభద్రతల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణ, సిబ్బంది పనితీరు, మరియు పెండింగ్ కేసుల వివరాలపై ఆమె ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందించాలని ఈ సందర్భంగా సిబ్బందిని ఆదేశించారు.

డీసీపీ కవిత ఆదేశాలలో ముఖ్యాంశాలు:

త్వరితగతిన కేసుల దర్యాప్తు: స్టేషన్‌లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.

బాధితులకు భరోసా:

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, మహిళలు, వృద్ధుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ: రాత్రి వేళల్లో గస్తీని మరింత ముమ్మరం చేసి, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మట్టేవాడ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డీసీపీ ఆదేశాల మేరకు విధుల్లో మరింత పారదర్శకతతో వ్యవహరిస్తామని సిబ్బంది పేర్కొన్నారు.మొత్తంగా మట్టేవాడ పోలీస్ స్టేషన్ తనిఖీ ద్వారా పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంచాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు

మెదక్ పల్లిలో (హాక)సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

తలకొండపల్లి, నేటి శుభోదయ : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విష్ణు (హాక) సెంటర్‌ను ముఖ్యఅతిథిగా హాజరైన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించడం జరిగింది.తదుపరి అదే గ్రామంలో (సర్) ప్రక్రియలో భాగంగా బీఎల్ఏల అనుసంధాన ప్రక్రియను పరిక్షించి,పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎమ్మార్వోతో పాటు సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం గ్రామ అభివృద్ధి కోసం మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సాతంరాయి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద బాధితులకు శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కొలను ప్రదీప్ అండ

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ : సాతంరాయి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కొలను ప్రదీప్ రెడ్డి వారి కుటుంబాన్ని ఆదుకుంటానని భరోసానివ్వడం జరిగిందన్నారు.ఇలాంటి సంఘటనలు ఏ కుటుంబంలో జరగకూడదు ఇలాంటి అన్యాయం ఎవరికీ జరగకూడదు.ఈ ప్రమాదానికి కారణం ప్రభుత్వానిదే,ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే వెంటనే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి ప్రభుత్వం తరపున సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈప్రోగ్రాంలో మహిళా అధ్యక్షులు పరమేశ్వరి,ప్రధాన కార్యదర్శి రాహుల్,జనార్ధన్,సీనియర్ నాయకులు వెంకటరెడ్డి,రాజేందర్,బీసీ అధ్యక్షులు అర్జున్,ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి,యూత్ అధ్యక్షులు టిల్లు,ఉపాధ్యక్షులు పరమేష్,హరి గౌడ్,యాదగిరి,గుంటి చరణ్,శ్రీకాంత్ యాదవ్,చందు,రాజు,వజిత్,బిక్షపతి,ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నేతలపై వ్యక్తిగత దూషణలే సీఎం ఎజెండా

-మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్

ఖమ్మం, నేటి శుభోదయ : అభివృద్ధి, ప్రగతి అంశాలను వదిలేసి రోత మాటలు, బూతులు, వ్యక్తిగత దూషణలతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, పువ్వాడ అజయ్ కుమార్ లపై సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడారని మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ విమర్శించారు. సీఎం పర్యటనతో ఖమ్మం జిల్లాకు కొత్తగా ఒరిగిందేమీ లేదని అన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో సీఎంగా కేసీఆర్ ఖమ్మం జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు ప్రకటించేవారని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనల్లో అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు

విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండలం పోమాల్‌పల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పోలేపోగు అనిల్ తన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిర్వహించారు. తన తల్లి పోలేపోగు హంసమ్మ, చెల్లి చిట్టి జ్ఞాపకార్థంగా గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఎం.ఏ., ఎల్ఎల్బీ అనిల్‌ను శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రమేష్ మాట్లాడుతూ,, జన్మదినాలను కేవలం కేక్ కట్ చేయడం, ఆర్భాట వేడుకలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం గొప్ప ఆలోచన అని ప్రశంసించారు. తల్లి, చెల్లి జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల ద్వారా చిర స్థాయిగా నిలబెట్టడం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తి పెంపొందుతుందని, యువతలో సేవా దృక్పథం మరింత బలపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి యువత ముందుకు రావాలని, సమాజ సేవే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి, నర్సింలు, మహేష్, మల్లేష్, శ్రీకాంత్, కరుణాకర్, మహి, భరత్, పెరుమాళ్ల శ్రీకాంత్, వెంకటయ్య, లింగమ్మ, ఎల్లయ్య, బాలమణి, యాదమ్మ, సావిత్రి, వినయ్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

డ్వాక్రా మహిళలకు బంపర్ ఆఫర్

- వడ్డీ లేని రుణాలపై డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి మెగా రైతు మేళాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీరు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్ కార్యకలాపాల బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,000 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ధాన్యం, మొక్కజొన్న, జొన్నల కొనుగోలు ద్వారా రైతులను అన్ని విధాలా ఆదుకున్నామని తెలిపారు. మాటలతో కాదు, చేతలతో రైతు సంక్షేమాన్ని నిరూపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, రైతుల సంక్షేమానికి శాశ్వత పరిష్కారాలే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, ఆ వెన్నెముకను మరింత బలోపేతం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు.మహిళల్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం. 9 రోజుల్లో

రూ.9వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద ఎకరాకు రూ.5వేలే ఇచ్చేది. గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులు జమ చేసేందుకు 160 రోజులు పట్టేది. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఎగ్గొట్టిన వడ్డీలేని రుణాలను కూడా అందిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇస్తాం. ఇప్పటికే మహిళలకు రూ.67 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం' అని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం తెలిపారు.

గోదావరి జలాలు తీసుకురావడం నా పూర్వజన్మ సుకృతం

ఖమ్మం, నేటి శుభోదయ : గోదావరి నీళ్లను సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి సాగర్ కాలువలోకి మళ్లించే కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య గోదా రమ్మకు చీర,సారా పసుపు , కుంకుమ వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.... గత పాలకులు సుమారు 860 కోట్ల ప్రజాధ నాన్ని దోచుకున్నారే తప్ప రైతులకు మేలు చేయలేదని, ఏ ప్రాజెక్టు సరిగ్గా నిర్మాణం చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ కెనాల్ ను నిర్మాణం జరిగిందని అన్నారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తు న్నారని, ఈ ప్రాంతమంతా గోదావరి జలాలకు కావడంతో పంటలు సమృద్ధిగా పండి రైతుల ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందని ఆయన అన్నారు. వైరా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. సాగునీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బంది దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టిందని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల సమస్యను తెలు సుకుని రైతులకు ప్రాధాన్యత ఇస్తూ గోదావరి జలాలను సీతారామ లిఫ్ట కెనాల్ ద్వారా సాగర్ కాలువ కు మళ్ళించే చర్యలు తీసుకున్నారని తెలిపారు. సరైన సమయంలో సాగునీరు అందించడం వల్ల పంటల సాగు సాగుతుందని ,దీంతో భూగర్భ జలాలపై ఆధారపడవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. గోదావరి జలాలకు సాగర్ కాలవలు మళ్లించడం ద్వారా వేలాది ఎకరాలు రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, ఈ ఈ బాబురావు, డి ఈ చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, గుత్తా వెంకటేశ్వరరావు, మేడ ధర్మారావు, శోభన్ నాయక్, భూక్య లాలు నాయక్, వివిధ గ్రామాల రైతులు నాయకులు పాల్గొన్నారు.

ఫోకార్స్ రిట్రీట్-2026 నార్మ స్వర్ణోత్సవ సంవత్సర సంబరాలు.

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ : ఫోకార్స్ రిట్రీట్–2026 నార్మ స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా,ఫోకార్స్ (ఫౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్) రిట్రీట్ 2026ను జూలై 10న ప్రారం భించారు.ఈ రిట్రీట్ ముఖ్య ఉద్దేశ్యం,ఫోకార్స్ పాఠ్యప్రణాళిక,రూప కల్పన,వ్యవధిని మెరుగుపరచడం కోసం అనుభవజ్ఞులైన ఫోకార్స్ శాస్త్రవేత్తల నుండి సూచనలు సేకరించడం,అలాగే ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఫోకార్స్ మార్గదర్శకులను,నార్మ వర్గాన్ని ఒకచోట చేర్చడం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ యశ్‌పాల్ సింగ్ మాలిక్,ఐసిఎఆర్,డిడిజి (వ్యవసాయ విద్య) మాట్లాడుతూ..వ్యవసాయ రంగానికి మరింత ప్రయోజనం చేకూ ర్చేందుకు,అనుభవజ్ఞులైన వ్యవసాయ శాస్త్రవేత్తల గొప్ప అనుభవా లను నమోదు చేసి,యువ శాస్త్రవేత్తలతో పంచుకోవాలి" అని అన్నారు.ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించేందుకు,అనుభవజ్ఞులు శిక్షణ పొందుతున్న శాస్త్రవేత్తలకు మార్గదర్శకత్వం వహించడం కొనసాగించాలని ఆయన మరింతగా నొక్కి చెప్పారు.నార్మ డైరెక్టర్,డాక్టర్ ఆర్.మీనాక్షి సుందరం మాట్లాడుతూ, వ్యవసాయ పరిశోధన నిర్వహణలో అనుభవజ్ఞులైన నాయకులు,విధాన నిపుణుల గొప్ప అనుభవాల నుండి నేర్చుకో వడం ద్వారా,నార్మ్ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వ్యవసాయ శాస్త్ర నాయకులను తీర్చిదిద్దగలదని అన్నారు.అటువంటి నాయకత్వం ద్వారా,రైతులకు సేవ చేయడం ద్వారా 2047 నాటికి విక్సిత్ భారత్ దార్శనికతను సాకారం చేయడంలో ఈ సంస్థ దోహదపడగలదని ఆయన అన్నారు.ఫోకార్స్ (ఫోవర్స్) అనుభవజ్ఞుల నుండి ఆవిష్కర ణలు,అంతర్దృష్టులను పొందుపరచడం ద్వారా,ఫోకార్స్ పాఠ్యప్రణా ళిక,కార్యక్రమ రూపకల్పనను మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశం నార్మ్ కు సహాయపడుతుందని ఆయన తెలిపారు.సమా వేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..సంయుక్త సంచాలకులు డాక్టర్ గోపాల్ లాల్,ఈ పునఃసమావేశంలో ఫోకార్స్ అనుభవజ్ఞులతో సంభాషణలు, బృంద నిర్మాణ కార్యకలాపాలు,ఒక సాంస్కృతిక కార్యక్రమంలో స్మరణ సమావేశాలు ఉంటాయని చెప్పారు.అంతకు ముందు,ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గణేష్ కుమార్,సమావేశానికి స్వాగతం పలికి,కార్యక్రమం గురించి వివరించారు.1985 నుండి 1995 వరకు గల 34 ఫోకార్స్ బ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 46 మంది మాజీ ఐసీ ఏఆర్ (ఐసిఎఆర్) డైరెక్టర్లు,ప్రిన్సిపల్ సైంటిస్టులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.నారం అధ్యాపకులు,సీనియర్ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిద్దాపూర్ లో ఉద్రిక్త వాతావరణం

షాద్నగర్, నేటి శుభోదయ : జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు స్వచ్ఛందంగా వెళుతున్న భారతి జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,వడ్డే బాలయ్య,మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,శ్రీధర్, తదితర మహిళలను, అడ్డుకున్న రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు.మహిళలకు మద్దతుగా నిలిచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,వడ్డే బాలయ్య,మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,శ్రీధర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకారులకు మధ్య వాగ్వివాదం చోటుచేసు కుంది.ఈ ఘటనతో సదరు ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ముందస్తు చర్యగా తదితరులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

విద్యార్థుల ఆంగ్ల భాషాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి -మండల విద్యాధికారి ఎం.లక్ష్మి

మంథని, నేటి శుభోదయ :

విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాల పెంపుతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని మండల విద్యాధికారి ఎం. లక్ష్మి అన్నారు. మంథనిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 8 నుంచి 10 వరకు నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆంగ్ల విషయ పాఠశాల సహాయ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యా ప్రణాళికలను సమగ్రంగా రూపొందించి, విద్యా క్యాలెండర్‌కు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అభ్యసన ఫలితాలు, పనితీరు ప్రమాణాల సూచికల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.విద్యార్థులందరికీ ప్రాథమిక స్థాయి పరీక్ష నిర్వహించి, ఫలితాలను విశ్లేషించి ప్రత్యేక ఫలితాల నమోదు పుస్తకంలో నమోదు చేయాలని తెలిపారు. వాటిని తెలంగాణ పాఠశాల అనువర్తనంలో నమోదు చేసి, తక్కువ అభ్యసన స్థాయిలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక పునరావృత బోధన చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో నాణ్యమైన విద్యను

మరింత బలోపేతం చేసి, నిర్దేశించిన విద్యా లక్ష్యాలను సాధించ డంలో ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. శిక్షణలో తరగతి గది బోధన వ్యూహాలు, సృజనాత్మక కార్యకలాపాలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, బొమ్మల ఆధారిత బోధన, సమగ్ర విద్య, మూల్యాంకన విధానం, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై జిల్లా వనరుల బృంద సభ్యులు గడ్డం జగదీశ్వర్, డి. నాగరాజు, కె. వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన
ఫ్యూచర్ సిటీ సీపీ డా. తరుణ్ జోషి

తలకొండపల్లి, నేటి శుభోదయ : ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్ శుక్రవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ భవన సముదాయాన్ని, రికార్డులను మరియు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం పోలీస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి,శాంతిభద్రతల పరిరక్షణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి, స్టేషన్‌లో సుదీర్ఘకాలంగా పెండిం గ్ లో ఉన్న గ్రేవ్ (UI) కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రాంతంలో దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నేరాలను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు. టెక్నాలజీ వినియోగంలో భాగంగా CCT NS విధానంలో అన్ని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని (అప్‌డేట్) స్పష్టం చేశారు. సాంకేతికత వినియోగం – సైబర్ నేరాలపై నిఘా:ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,బాధితులకు తక్షణ న్యాయం చేయడంతో పాటు ప్రజల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సీపీ పిలుపునిచ్చారు. కేసు ల దర్యాప్తులో నాణ్యతా ప్రమాణాలను పెం చేందుకు e-సాక్షి (e-Sakshi) మొబైల్ అప్లికేషన్‌ను సిబ్బంది అంతా సమర్థవంతంగా వినియోగించుకోవాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శక సేవలు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని,ప్రజలందరికీ సత్వర, పారదర్శక మరియు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని,పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్), ఏసీపీ ఎస్. జానకి రెడ్డి,తలకొండపల్లి ఎస్‌హెచ్‌ఓ వి. జానకి రెడ్డిలతో పాటు కమిషనరేట్ పరిధిలోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ
- రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎస్. కరుణాకర్

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం 78వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక టాప్ బేకరీ చౌరస్తా నుంచి ఆర్‌బీ నగర్ గ్రౌండ్ వరకు వందలాది మంది విద్యార్థులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి, ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. ర్యాలీలో దేశభక్తి నినాదాలు, విద్యార్థి చైతన్యాన్ని ప్రతిబింబించే నినాదాలతో శంషాబాద్ పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎస్.కరుణాకర్ మాట్లాడుతూ.. 1949 జూలై 9న ఆవిర్భవించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగి దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులను చైతన్యవంతం చేస్తోందన్నారు.గత 78 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య కోసం ఉద్యమాలు,జాతీయ పునర్నిర్మాణం,సామాజిక సేవ, నాయకత్వ వికాసం వంటి రంగాల్లో ఏబీవీపీ విశేష సేవలు అందిస్తోందని తెలిపారు.జ్ఞానం శీలం ఏకత" అనే త్రిసూత్రం ఏబీవీపీకి మార్గదర్శకమని, జ్ఞానం వ్యక్తిత్వ వికాసానికి,శీలం సమాజ విశ్వాసానికి,ఏకత దేశ సమగ్రతకు ప్రతీకలని అన్నారు.విద్యార్థి కేవలం ఉద్యోగం కోసం చదివే వ్యక్తి కాకుండా,దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యతగల పౌరుడిగా ఎదగాలని ఏబీవీపీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, నాణ్యమైన విద్య,పారదర్శక విద్యా విధానం, అవినీతి నిర్మూలన, క్యాంపస్ అభివృద్ధి వంటి అంశాలపై ఏబీవీపీ అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. అలాగే సామాజిక సేవలో భాగంగా రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు,విపత్తుల సమయంలో సహాయక చర్యలు,సైబర్ సెక్యూరిటీ అవగాహన, డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో విశిష్టమైన సేవలు అందిస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వేలాది మంది ఏబీవీపీ కార్యకర్తలు జైలు శిక్షలను సైతం ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. దేశ సమైక్యత, జాతీయ భద్రత, సరిహద్దుల రక్షణ, అక్రమ చొరబాట్ల నియంత్రణ వంటి జాతీయ అంశాలపై కూడా ఏబీవీపీ ఎప్పటికప్పుడు తన గళాన్ని వినిపిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి పరశురామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంషాబాద నగర కార్యదర్శి బత్తుల భరత్, రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ అఖిల్, నగర కార్యకర్తలు దినేష్, మనీష్, వేణు, తిరుపతి, వెంకట్ భరత్ వాజ్, వినయ్ పాల్గొన్నారు.

టియుడబ్లూజే - ఐజేయు భద్రాద్రి జిల్లా ఆర్గనైజింగ్
కార్యదర్శి గా సోముల గిరిప్రసాద్

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్లూజే – ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా సీనియర్ జర్నలిస్టు సోముల గిరి ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన యూనియన్ సమావేశం లో ప్రెస్ అకాడెమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, టియుడబ్లూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ సమక్షం లో గిరి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గిరి ప్రసాద్ తన వృత్తి ప్రస్థానం లో ప్రజాశక్తి నుండి నేటి వరకు సుదీర్ఘ కాలం నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్ట్ గా కొనసాగుతున్నారు. సామాజిక బాధ్యత తో, వామపక్ష, అభ్యుదయ భావాలతో, ప్రజా కోణం లో వార్తలు, ప్రత్యేక కథనాలు, విశ్లేషణలు అందించిన "సోముల గిరిప్రసాద్ " ఉమ్మడి ఖమ్మం జిల్లా లో అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి యూనియన్ జిల్లా కమిటి ఆధ్వర్యం లో కృషి చేస్తానని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్ట్ ల సహకారం తో తమ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గిరి ప్రసాద్ ఎన్నిక పట్ల జర్నలిస్టులతో పాటు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, సామాజిక, వ్యాపార ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

వైరా లో నిరసన తెలిపిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, సిబ్బంది

ఖమ్మం, వైరా, నేటి శుభోదయ : ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖలో అతి కీలకమైన వైద్య విధాన పరిషత్ లో గత కమిషనర్ మే నెలలో పదవీ విరమణ చేసినప్పటికీ ఇంతవరకు ఆ స్థానంలో ఎవరినీ పూర్తిస్థాయి పర్యవేక్షణాధికారిని నియమించక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి జాయింట్ యాక్షన్ కమిటీ,మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు ఏరియా హాస్పిటల్, వైరా ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు బదిలీ అయిన హాస్పిటల్స్ లో పనిచేస్తున్న టీ.వీ.వీ.పీ ఉద్యోగులను టీ.వీ.వీ.పీ హాస్పిటల్స్ లో సర్దుబాటు ప్రక్రియ ఆలస్యం కావడం,సాధారణ బదిలీలలో ఏర్పడ్డ సమస్యలపై సరైన చర్యలు తీసుకోకపోవడం, ఉద్యోగుల పదోన్నతులు, ఉద్యోగుల సర్వీసెస్ క్రమబద్ధీకరణ నిలిచిపోవడం,190 జీ . ఓ అమలులో జాప్యం కావడం,కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపు ఉత్తర్వులు రాకపోవడం ,పెండింగ్ బిల్లుల చెల్లింపు లో ఆలస్యం కావడం ఇంకా ఇలాంటి అనేక రకాల సమస్యల పరిష్కారానికి, ఆయా విషయాల గురించి తమ ఉన్నతాధికారులకు విన్నవించుకొనే అవకాశం లేని పరిస్థితిలో అనివార్యంగా తాము రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అర్హులైన, అనుభవజ్ఞులైన వైద్యాధికారిని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మారబోతున్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు పూర్తిస్థాయి డైరెక్టర్, కమిషనర్ ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమం లో డా. సుధారాణి,డాక్టర్ మాధురి, డాక్టర్ ఆశాజ్యోతి నర్సింగ్ సూపర్డెంట్ గ్రేడ్.2 బి.సునీత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.శ్రీదేవి సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ కె. స్టెల్లా, కె.స్వర్ణలత, వై. రమాదేవి, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ జి.అనిత, హెల్త్ సూపెర్వైసర్ వీరమణి,జూనియర్ అసిస్టెంట్లు సతీష్, అశ్విని పాల్గొన్నారు.

సర్పంచుల ఫోరం తరఫున అభినందనలు
తెలిపిన పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాదిగ

షాద్నగర్, నేటి శుభోదయ : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా నియమితులైన ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగను కొత్తూరు మండల కేంద్రంలో పెంజర్ల సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ మాదిగ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే రాజ్యాంగబద్ధమైన కమిటీలో పెంటనోళ్ల నరసింహ మాదిగకు అవకాశం లభించడం అభినందనీయమని అన్నారు. ప్రజల సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పనిచేసే ఈ కమిటీ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలును పర్యవేక్షించడం, దాడులు, దౌర్జన్యాలు, కేసుల నమోదు, ఫిర్యాదులు, అభియోగ పత్రాల దాఖలు, న్యాయస్థానాల్లో జాప్యాలు వంటి అంశాలను సమీక్షించి పరిష్కార చర్యలు చేపట్టే రాజ్యాంగబద్ధమైన కమిటీ అని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమీక్ష సమావేశాలకు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమంలో పనిచేసిన నాయకులకు లభిస్తున్న గుర్తింపులో భాగంగానే ఈ అవకాశం దక్కిందని, ప్రజల గొంతుకగా పనిచేసే అవకాశం రావడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో లింగారం సురేష్ గౌడ్, అంబటి నందు, దేశాల భీమయ్య, పానుగంటి శ్రీను, ఎం. శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ పాదయాత్రను జయప్రదం చేయండి

: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపు

భద్రాచలం, నేటి శుభోదయ : అంగన్వాడీ కేంద్రాలను పరిరక్షిస్తూ "సేవ్ ఐ సిడిఎస్ – సేవ్ అంగన్వాడీ సెంటర్స్" నినాదంతో, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎ ఐ టి యు సి) ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీలలో భద్రాచలం నుండి కొత్తగూడెం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ , అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.సీతా మహాలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు రూ.18,000 వేతనం అమలు చేయాలనే హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీ ఉద్యోగులపై విధిస్తున్న బి ఎల్ ఓ డ్యూటీతో పాటు ఇతర అదనపు పనులను రద్దు చేయాలని, ఫ్రీ ప్రైమరీ సెంటర్లను ఉపసంహరించుకోవాలని, రూ.1 కోటి ప్రమాద బీమా, హెల్త్ కార్డు, పీఫ్ సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పాదయాత్రను ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.కె. సాబీర్ పాషా మరియు కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ప్రారంభిస్తారని తెలిపారు.పాదయాత్ర ప్రారంభ సందర్భంగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే జమలయ్య. నాయకులు వేల్పుల మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు గోనే మణి, రెడ్డి అరుణ, సంధ్య, పాయం లత, చిన్నారి, శోభరాణి, అనిత. పార్వతి, శ్రీదేవి, సరోజా, కమల. పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి బలమైన పునాది SIR.. ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా భాగస్వామి కావాలి -అనుమగల్ల రమేష్

కేశంపేట, నేటి శుభోదయ : రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం పోమాల్‌పల్లి గ్రామంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి గ్రామస్థులు విశేష స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమగల్ల రమేష్ (ఎంఎ ఎల్ఎల్బీ) పాల్గొని గ్రామ ప్రజలకు కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి అర్హ ఓటరు తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైతే మార్పులు, చేర్పులు, తొలగింపులు చేయించుకుని ఎస్ఐఆర్ గణన ఫారాన్ని పూర్తిగా నింపి సమర్పించాలని ఆయన కోరారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, బీఎల్ఓ భాగ్యమ్మ, బుక్ కీపర్ మంగమ్మ మాట్లాడుతూ,, పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అవగాహన కల్పించారు.అనుమగల్ల రమేష్ మాట్లాడుతూ,, ఓటు హక్కు ప్రతి పౌరుడి విలువైన రాజ్యాంగ హక్కు అని, దాన్ని పరిరక్షించుకోవాలంటే SIR కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, చంద్రయ్య, మహేష్, మల్లేష్, భరత్, శ్రీకాంత్, అనిల్, వినయ్, యల్లయ్య, మధు, వెంకటయ్య, యాదమ్మ, లింగమ్మ, సావిత్రి, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాధికార సమరభేరి సభ విజయంపట్ల ప్రజలకు కృతజ్ఞతలు..

మియాపూర్, నేటి శుభోదయ :
బీసీల ఐక్యత కోసం కృషి చేస్తూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇటీవల భువనగిలో నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి సభ జయప్రదం ఆయన నేపథ్యంలో అందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బి. రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నర్సింగ్ ముదిరాజ్, మహిళ ప్రెసిడెంట్ బి. విజయలక్ష్మి ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మియాపూర్ ఆల్విన్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ అధినేత ఇచ్చిన సూచనల మేరకు సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. తీన్ మల్లన్న తీసుకున్న నిర్ణయం మేరకు పనిచేస్తామని, సభ జయప్రదం చేయడానికి కృషి చేసిన ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకి, సోషల్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ నేత, గౌరవ అధ్యక్షుడు యాప్రాల్ రాజు, జిల్లా కార్యదర్శి పద్మ, కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడు జహంగీర్, ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ఖమ్మం, నేటి శుభోదయ :
ఖమ్మం నగరంలో గల నెహ్రూ నగర్ ప్రాంతంలో పాత భద్రాద్రి బ్యాక్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శుక్రవారం భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకురి క్రిష్ణ మూర్తి ప్రారంభించారు. ఈ హాస్పత్రిలో జనరల్ వైద్య సేవలతో పాటు న్యూరో సైకియాట్రీ, డెర్మటాలజీ, ఈఎన్ టీ, డెంటల్, ఓఎంఎఫ్ఎస్, క్రిటికల్ కేర్, వంటి ప్రత్యేక సదుపాయాలతో 24 గంటల పాటు సేవలందించడానికి ఆస్పత్రిని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. జనరల్ వార్డు, స్పెషల్ రూమ్స్, ఐసీయూ, ల్యాబ్ తో పాటు అంబులెన్స్ సర్వ సన్నద్ధంగా వ్యాధిగ్రస్తులకు సత్వరం వైద్య సేవలకు సిద్ధంగా ఉంచామని ఆస్పత్రి యాజమాన్యం పిట్టల శ్రీకాంత్ రాజ తెలిపారు. ప్రమీల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభోత్సవ డాక్టర్ కన్నెగంటి శివరామక్రిష్ణ (ఎండీ జనరల్ మెడిసిన్), డాక్టర్ మోపర్తి సురేష్ బాబు (ఎండీ పీడియార్టీక్), డాక్టర్ పరుచూరి వెంకటేశ్వర రావు (ఎండీఎస్), డాక్టర్ జంగాల సునిల్ కుమార్ (డీఎం గ్యాస్ట్రో), డాక్టర్ కె.స్వర్ణ కుమారి (డీజీఓ), డాక్టర్ భరత్ బాబు (ఎండీ జనరల్ మెడిసిన్), డాక్టర్ కె. రవికుమార్ ,డాక్టర్ రమేష్ రెడ్డి ఆలంపాటి(ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ వరుణ్ జొన్నలగడ్డ (ఎంఎస్ న్యూరో సర్జన్) లతోపాటు పలువురు జూనియర్ డాక్టర్లు వివిధ ఆస్పత్రుల యాజమాన్యాలు హాజర య్యారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు ఆస్పత్రి మెనేజ్ మెంట్ కు శుభా కాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మంచిగా వైద్య సేవలను అందించి, ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అభిలాష్ రెడ్డి, కీర్తి ప్రవళికాను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వాతీ ఆస్పత్రి మేనేజ్ మెంట్ లక్ష్మణ్ రావు, స్పర్శ ఆస్పత్రి మేనేజ్ మెంట్ భాస్కర్ రెడ్డి, శశి ఆస్పత్రి మేనేజ్ మెంట్ శ్రీను, క్యూర్ ఆస్పత్రి మేనేజ్ మెంట్ వాసు, నందన ఆస్పత్రి మేనేజ్ మెంట్ పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస ఆస్పత్రి మేనేజ్ మెంట్ వెంకన్న, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ వెంకటా చారీ, ఉపాధ్యక్షుడు వెంకట రామయ్య, కార్యదర్శులు టీ.రాము, శ్రీనివాస రావు, బీ.వెంకటేశ్వర్లు,

టి శ్రీనివాస రావు, ఆర్ఎంపీ డబ్లుఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొండల రావు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కొమరయ్య, మైనార్టీ జిల్లా గౌరవ అధ్యక్షుడు హస్సన్, లంబాడీ హక్కుల పోరాట సమితీ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రూరల్ మండల అధ్యక్షులు పి.భాస్కర్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు నారాయణ, కూసుమంచి మండల అధ్యక్షులు యాదగిరి, ముదిగొండ మండల అధ్యక్షులు ఉపేందర్, చితకాని మండల కార్యదర్శి నాగేశ్వరరావు, కొణిజర్ల మండల అధ్యక్షులు రామారావు, అర్బన్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కాంపెల్లి మండల అధ్యక్షులు దుస్సా మనోహర్, కారేపల్లి మండల అధ్యక్షులు వీరయ్య చౌదరి, ఇల్లెందు మండల అధ్యక్షులు మల్లిఖార్జున్, ఏన్కూరు మండల సెక్రెటరీ మధు, తల్లాడ మండల అధ్యక్షులు పాషా, కురవి మండల అధ్యక్షులు సురేందర్, సీరోలు మండల అధ్యక్షులుశ్రీనివాస్, మరిపెడ మండల అధ్యక్షులు మురళి, నెల్లికుదురు మండల అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ వికాసానికి శాస్త్రవేత్తలు ప్రధాన నిదర్శన:చార్వాక

వరంగల్ , నేటి శుభోదయ :
మానవ–కేంద్రీకృత అభివృద్ధి గురించి ఆలోచించినప్పుడు, విద్య మరియు శ్రేయస్సు స్థితిస్థాపకతకు ప్రాథమిక స్తంభాలుగా ఆలోచిస్తామని.సైంటిఫిక్ స్టడీ ఫోరం (ఎస్ఎస్ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక మరియు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ అన్నారు.విద్యుత్ శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త నికోలా టెస్లా జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం, భీమారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం నికోలా జయంతి వేడుకలను సైంటిఫిక్ స్టడీ ఫోరం (ఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు ఉషారాణి అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నికోలా టెస్లా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చార్వాకసుమన్ మాట్లాడుతూ..నికోలా టెస్లా జీవితం, శాస్త్ర పరిశోధనలు, ఆల్టర్నేటింగ్ కరెంట్ (ఏసీ) విద్యుత్ వ్యవస్థ అభివృద్ధిలో ఆయన చేసిన అపూర్వ సేవలను విద్యార్థులకు వివరించారు.శాస్త్రీయ దృక్పథం,పరిశోధనలో ఆయన తపన, వినూత్న ఆలోచనలు సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైనదని విద్యార్థులకు తెలియజేశారు. తరగతి గదిలో నేర్చుకున్న సైన్స్ పాఠాలను నిజజీవితంలో ఆస్వాదించాలని అదేవి

ధంగా సమాజంలో ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం మూఢనమ్మకాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమంలో భాగంగా సైంటిఫిక్ మ్యాజిక్ షో నిర్వహించి అందులోని రహస్యాలను విద్యార్థులకు వివరించారు.ప్రపంచంలోనే శాస్త్రీయ చైతన్యం, విజ్ఞాన వికాసం, ఆధునిక సాంకేతిక అభివృద్ధిలో టెస్లా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు విజ్ఞాన శాస్త్రాభిమానులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభ్యాసన ఫలితాల సాధనకు ఆంగ్ల ఉపాధ్యాయులు కృషి చేయాలి

-ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గడ్డం జగదీశ్వర్

మంథని, టి శుభోదయ :
విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చదవడం, సృజనాత్మకంగా రాయడం వంటి వివిధ రకాల ఇన్నోవేటివ్ అభ్యాసన ఫలితాలు సాధించేందుకు ఆంగ్ల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) పెద్దపల్లి అధ్యక్షుడు గడ్డం జగదీశ్వర్ అన్నారు. గురువారం మంథని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల సబ్జెక్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలోబి జగదీశ్వర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2016 వ సంవత్సరంలో ఏర్పడిన ఎల్టా అధ్వర్యంలో ఉపాధ్యాయులకు సృజనాత్మక బోధన వ్యూహాలు, టెక్నాలజీ వినియోగం, కంటిన్యూ ఎస్ ప్రొఫెషనల్ డెవెలప్మెంట్ కార్యక్రమాలు చేపడుతూ ఉపాధ్యాయుల బోధనా వ్యూహాలు పెంపొందించుటకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆంగ్ల భాషాభివృద్ధికి పాఠ్యాంశాల అభ్యాసన ఫలితాలు (లెర్నింగ్ ఔట్కమ్స్) సాధించుటకు, పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ పై శ్రద్ధ వహించి చక్కని పీరియడ్ ప్లాన్స్ తరుచేసుకొని ఎల్టా సబ్జెక్ ఫోరమ్ అధ్వర్యంలో విద్యార్థులకు రీడింగ్ కాంప్రహెన్షన్ నైపుణ్యం పెంచుటకు విద్యార్థులను ఇండిపెండెంట్ లెర్నర్స్ గా, వారు చదివినది మళ్లీ అర్థవంతంగా మాట్లాడేలా, చదివిన అంశాలు సృజనాత్మక రచనల రూపంలో వ్రాసేలా బోధనా వ్యూహాలు రూపొందించుకొని బోధన చేయాలన్నారు. ఆగస్టు మొదటి వారంలో జరుగనున్న ఆంగ్ల సబ్జెక్ సృజనాత్మక పోటీల ఈవెంట్ కి విద్యార్థుల ఆంగ్ల భాషాభివృద్ధికి స్పెల్ బి, వన్ మినిట్ ఇంగ్లీషు, ఉపన్యాస పోటీలు, జి.కె. టెస్ట్, స్టేజ్ పెర్ఫార్మెన్స్ సృజనా

త్మక నాటికల పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అధ్యక్షుడు గడ్డం జగదీశ్వర్ తెలిపారు. ఈ నెల రిటైరు కాబోతున్న నాగారం ఆంగ్ల ఉపాధ్యాయుడు పి. శ్రావన్ ను ఎల్టా అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎల్టా ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, ఉపాధ్యక్షులు గసికంటి రమేష్, ఎస్. రజనీ వందన, ట్రెజరర్ బి. లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శేషాద్రి ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సిహెచ్. రాజ్ కుమార్, ఏ. సతీష్, ఇ. విఠల్ రావు, కడవేరుగు శ్రీనివాస్, ఏ.గీతారాణి, ఎం.లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కు విషయంలో పారదర్శకత పాటించాలి

- ఎంపీ వద్దిరాజు, లోకసభ మాజీ సభ్యులు

న్యూఢిల్లీ, హైదరాబాద్, నేటి శుభోదయ :ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియ విజయవంతం కావాలంటే బూత్ లెవల్ అధికారుల (బిఎల్ఓ లు) పనితీరు మరింత సమర్థవంతంగా ఉండాలని లోకసభ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి వివరించారు.ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో నియమించిన బూత్ లెవల్ అధికారులకు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడంతో పాటు, అవసరమైన ఫారాలు కూడా అందుబాటులో లేని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, లోకసభ మాజీ సభ్యులు వినోద్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ల కూడిన ప్రతినిధి బృందం ఢిల్లీ అశోకా రోడ్డు ఉన్న నిర్వాచన్ సదన్ లో శుక్రవారం సాయంత్రం భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్,కమిషనర్లు డాక్టర్ సుఖబీర్ సింగ్ సంధూ, డాక్టర్ వివేక్ జోషిలతో భేటీ అయ్యారు.ఈ సమావేశం అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఇలాంటి సమస్యలు గుర్తించిన తర్వాత కొంతమంది అధికారులను మార్చిన విషయాన్ని కూడా ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.బీఆర్ఎస్ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల మంది బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించామని, వారు ప్రతి బూత్‌లో ఓటర్లకు సహాయపడుతూ సవరణ ప్రక్రియలో భాగస్వాములవుతున్నారని తెలిపారు.ఓటరు జాబితాల ప్రక్షాళన నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న ఆయన, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తే ఈ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగుతుందన్నారు. ముఖ్యంగా ఓటరు వివరాలను ఆధార్‌తో అనుసంధానం (Aadhaar Linking) చేస్తే డూప్లికేట్ నమోదులను గుర్తించడం సులభమవుతుందని సూచించారు. అయితే, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆధార్‌ను తప్పనిసరి (Mandatory) చేయడం సాధ్యం కాదని తాము గుర్తించామని, అయినా,తమ అనుభవం ప్రకారం దాదాపు 99 శాతం మంది ఓటర్లు స్వచ్ఛందంగా ఆధార్ వివరాలను అందిస్తున్నారని ఆయన తెలిపారు. అలాంటి సందర్భాల్లో ఆధార్ ఆధారిత ధ్రువీకరణ ఓటరు జాబితాల పరిశుభ్రతకు, పారదర్శకతకు ఎంతో ఉపయోగపడుతుందని కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ప్రతినిధి బృందం వివరించడం జరిగిందని వినోద్ కుమార్ వివరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ,ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రస్తుతం నెమ్మదిగా సాగుతోందని, ఇప్పటివరకు కేవలం 5 నుంచి 10 శాతం వరకు మాత్రమే ప్రక్రియ పూర్తయిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సమర్థవంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేందుకు మరింత సమయం అవసరమని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు చెప్పారు. ఈ మేరకు ఒకటి నుంచి రెండు నెలల పాటు గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశామన్నారు.దేశవ్యాప్తంగా ఓటరు జాబితాలు పూర్తిగా ప్రక్షాళన కావాలంటే సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న డూప్లికేట్ ఓటర్ల సమస్యను కూడా పరిష్కరించాల్సి ఉంటుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. తెలంగాణ–మహారాష్ట్ర, తెలంగాణ–కర్ణాటక, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్, తెలంగాణ–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదైన సందర్భాలు ఉన్నాయని, అలాంటి లోపాలను ఎస్ఐఆర్ ద్వారా సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతి భారత పౌరుడికి దేశం మొత్తంమీద ఒకే ఓటు ఉండాలన్నదే బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) ఆలోచన అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఏ రాష్ట్రంలో నివసిస్తున్నారో అక్కడే ఒక్కసారి మాత్రమే ఓటు నమోదు ఉండేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తాము సూచించినట్లు ఆయన చెప్పారు.ప్రస్తుతం బూత్ స్థాయిలో అవసరమైన ఫారాలు, సిబ్బంది, సాంకేతిక సౌకర్యాల కొరత వల్ల ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదన్న అంశాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఓటర్ల తొలగింపు, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారి ఓట్ల నమోదు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలంటే అదనపు సమయం అవసరమని వివరించడం జరిగిందన్నారు.తాము వివరించిన అంశాల పట్ల ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించిందని, పరిస్థితులను పరిశీలించి గడువు పెంపుపై నిర్ణయం తీసుకుంటామని బదులిచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణలోని పలు జిల్లాల్లో గణనీయ సంఖ్యలో డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తమ పార్టీ గుర్తించిందని, కొన్ని జిల్లాల్లో వేల సంఖ్యలో డూప్లికేట్ ఓటర్ల వివరాలను సేకరించి ఎన్నికల సంఘానికి నివేదిక రూపంలో అందజేశామని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో డూప్లికేట్ ఓటర్లు ఉన్నట్లు తమ పార్టీ అధ్యయనంలో తేలిందని, వాటిని తొలగించడం ద్వారా ఓటరు జాబితాలు మరింత స్వచ్ఛంగా, పారదర్శకంగా మారగలవన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, పూర్తిగా నిష్పాక్షికంగా, నిజాయితీగా, ప్రతి అర్హుడైన పౌరుడికి న్యాయం జరిగేలా నిర్వహించాలని బీఆర్ఎస్ తరఫున కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వివరించారు.

విద్యార్థుల కల నెరవేరింది -ప్రిన్సిపల్ కృషితో హాస్టల్ ప్రారంభోత్సవం

ఏన్కూర్, నేటి శుభోదయ :

నాలుగు దశాబ్దాలకు పైగా విద్యా సేవలు అందిస్తున్న ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కు గిరిజన బాలుర వసతిగృహం ప్రారంభం కావడంతో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాలేజీ ఉన్నప్పటికీ వసతిగృహం లేకపోవడం వల్ల మారుమూల గ్రామాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఈ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం అయింది.వసతిగృహ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మీటి కోటి సింహాచలం రిబ్బన్ కట్ చేసి వసతిగృహాన్ని ప్రారంభించారు. మామిడి తోరణాలతో అలంకరించిన వసతిగృహంలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చిన సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సింహాచలం మాట్లాడుతూ..... కళాశాలకు హాస్టల్ లేకపోవడం వల్ల విద్యార్థుల హాజరు తగ్గిందని దీంతో దూర ప్రాంతాల విద్యార్థులు నిత్యం రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లగా, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వసతిగృహం మంజూరు చేయించారని పేర్కొన్నారు.హాస్టల్ ఏర్పాటుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత శాఖలందరికీ కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం చదువుతున్న మొత్తం 40 మంది విద్యార్థులకు వసతిగృహ సదుపాయం కల్పిస్తున్నామని, వారికి సరిపడా పడకలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సీఎల్‌ఆర్‌సీ భవనాన్ని వసతిగృహంగా అందుబాటులోకి తీసుకురావడం ఆనందదాయకమని ఉందని అన్నారు.హాస్టల్‌లో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం ఆటస్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం స్టడీ అవర్ నిర్వహించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ప్రతిరోజూ ఒక్కో అధ్యాపకుని బాధ్యతలు అప్పజెప్తామని తెలిపారు.మారుమూల గ్రామాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు ప్రయాణ ఇబ్బందులతో చదువుపై దృష్టి సారించలేకపోతున్నారని, అలాంటి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వసతిగృహం ఏర్పాటు కోసం కళాశాల అధ్యాపక బృందం ఎంతో కృషి చేసిందని తెలిపారు.వసతిగృహం మంజూరు కావడానికి కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపాల్ సింహాచలం ను కళాశాల అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ ,సుందర్, బాబూలాల్, రామారావు, వెంకటేశ్వరరావు, విజయలక్షి , లక్ష్మీనరసింహారావు, రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న ,సాంబశివరావు, నవీన్ ,కవిత, బోధ నేతర సిబ్బంది కిషోర్ ,లావణ్య, హాస్టల్ వార్డెన్ విజయనిర్మల, పంచాయతీ రాజ్ ఏఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక విస్తృత సవరణ, సార్ ఇంటింటి గణన ఫారాలు, పాత ఓటరు డేటా ధృవీకరణ ఓటర్ల జాబితాలను ఆన్లైన్

- గ్రామ కార్యదర్శి కాలురి మహేష్

కేశంపేట్, నేటి శుభోదయ : ప్రత్యేక విస్తృత సవరణ లేదా సార్ అనేది ఇంటింటి గణన,ముందుగా నింపిన ఫారాలు,పాత ఓటరు డేటా ధృవీకరణ ద్వారా ఓటర్ల జాబితాలను ధృవీకరించడానికి,సవరించడానికి భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఒక ప్రక్రియనుకొనసాగించడం జరుగుతుందని పుట్టోని గూడ గ్రామ కార్యదర్శి కాలురి మహేష్ తెలిపారు.శుక్రవారం పుట్టోని గూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కాత్రవత్ చాప్లి భాస్కర్ నాయక్ తో కలిసి ప్రత్యేక విస్తృత సవరణ లేదా సార్ అనేది ఇంటింటి గణన,ముందుగా నింపిన ఫారాలు,పాత ఓటరు డేటామరణించిన,శాశ్వతంగా తరలివెళ్లిన,నకిలీ,పౌరసత్వం లేని ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా,అర్హులైన పౌరులు విస్మరించబడకుండా చూసుకోవడం అవసరం అని గ్రామ ప్రజలకు సూచించారు.అంతే కాకుండా భారతదేశం అంతటా ఓటర్ల జాబితాలు ఖచ్చితంగా ఉండేలా చూడటమే సార్ లక్ష్యం అని ఆయన వ్యాఖ్యానించారు.దేశవ్యాప్త సార్ ప్రక్రియను 27 అక్టోబర్ 2025న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రకటించారు.మే 2026లో భారత సుప్రీంకోర్టు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సార్) యొక్క చట్టబద్ధతను సమర్థించింది.ఎన్నికల సంఘానికి స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత ఎన్నికలను నిర్వహించాల్సిన రాజ్యాంగ బాధ్యత ఉందని పేర్కొంటూ,ఇది ప్రజా ప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగా ఉందని తీర్పు ఇచ్చిందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపిఓ భాను,ఉపాధ్యాయులు బద్రి,వార్డు సభ్యులు కే నర్సింహ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు సువర్ణ,విఓఎ పి పద్మ, ఎస్ వెంకటేష్ గౌడ్,,సదానందం గౌడ్,కె కుమార్,జంగ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

దీప్తి శ్రీనగర్ సామాజిక స్థలానికి సీఎంసీ అనుమతులు

- వివాదంలో టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు..



శేరిలింగంపల్లి, నేటి శుభోదయ : మియాపూర్ సర్కిల్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన 5,270 గజాల స్థలానికి సీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం వివాదానికి దారితీసింది. కాలనీవాసులు ఈ అనుమతులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, నిబంధనలను విస్మరించి అధికారులు వ్యవహరించారని ఆరోపిస్తున్నారు.హుడా ఆమోదించిన లేఔట్ ప్రకారం సర్వే నంబర్లు 119, 120, 125, 128, 137, 138/2, 139, 140, 150లోని 5,270 గజాల భూమిని పాఠశాలతో పాటు ఇతర సామాజిక అవసరాల కోసం కేటాయించినట్లు పేర్కొంటున్నారు. అనంతరం రెవెన్యూ శాఖ నిర్వహించిన సర్వేలో కూడా ఈ భూమి సామాజిక అవసరాల స్థలంగానే నమోదైందని కాలనీవాసులు చెబుతున్నారు.అయితే ఈ స్థలాన్ని వివిధ దశల్లో ప్రైవేటు సంస్థల పేర్లకు బదిలీ చేసి, తర్వాత ఇతరులకు విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఆ స్థలంలో నిర్మాణాలకు సీఎంసీ అనుమతులు జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు.ఈ వ్యవహారంపై దీప్తి శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన రాలేదని ఆరోపించింది. వివాదాస్పద స్థలానికి అనుమతులు ఇవ్వడం వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటాయని, సామాజిక అవసరాలకు ఉద్దేశించిన భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేసింది.దీప్తి శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. సీతారామయ్య మాట్లాడుతూ, కోట్ల రూపాయల విలువైన ఈ స్థలాన్ని కాపాడాలని పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. అనుమతుల మంజూరులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే కాలనీ అవసరాలకు కేటాయించిన భూమిని పరిరక్షించేందుకు న్యాయపరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

నులిపురుగుల నివారణతోనే పిల్లల ఆరోగ్య పరిరక్షణ : డాక్టర్ ప్రవీణ్

నిజామాబాద్ , నేటి శుభోదయ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు.పిల్లల్లో రక్తహీనత,పోషకాహార లోపం,ఎదుగుదల మందగించడం,చదువుపై ఏకాగ్రత తగ్గడానికి నులిపురుగులు కారణమవుతాయని తెలిపారు.ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని,పరిశుభ్రత పాటించే అలవాట్లు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఉప్పర్‌పల్లిలో ఘనంగా స్వామివార్ల తృతీయ వార్షికోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ : ఉప్పర్‌పల్లిలో ఘనంగా స్వామివార్ల తృతీయ వార్షికోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి (పిల్లర్ నెం.175 బస్‌స్టాప్ దగ్గర) లో గల శ్రీ సాయిబాబ మందిరంలో శ్రీ గణపతి స్వామి,శ్రీ సాయినాథ స్వామి,శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల తృతీయ (3వ) వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై,స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉప్పర్‌పల్లికి చెందిన శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి

- పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి బానోతు జగన్

ఖమ్మం, నేటి శుభోదయ : తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుచూ మహాసభల పోస్టర్లను స్థానిక ఖమ్మంలోని గిరి ప్రసాద్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన హక్కులను చట్టాలను రక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. వీటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసి గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విపలమయ్యఅన్నారు. గిరిజనులకు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ ను కచ్చితంగా అమలు చేయాలని ఆయన అన్నారు. గిరిజన సమాఖ్య పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నేటికీ సరైన పద్ధతుల్లో ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందన్నారు. ప్రతి సంవత్సరం యాక్షన్ ప్లాన్ ద్వారా నిధులు కేటాయించవలసిన అవసరం ఉన్నప్పటికీ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం నిధులను కేటాయించడంలో శూన్యమన్నారు. గతంలో లబ్ధిదారులకు మంజూరైన 216 కోట్ల రూపాయలు నేటికీ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉందని ఆయన తెలియజేశారు. రాజీవ్ యువ వికాసం పేరుతో ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ అమలుకు నోచుకోలేదని, గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందనీ ఆయన మండిపడ్డారు. తెలంగాణ గిరిజన సమాఖ్య మూడవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఈ నెల 18 19 తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా గిరిజనులు అధిక సంఖ్య లో పాల్గొని రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనసమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, బానోతు రామ్మూర్తి, జిల్లా కార్యవర్గసమితి సభ్యులు బానోతు నాగేశ్వరరావు, మండల నాయకులు అజ్మీర రవి తదితరులు ఆవిష్కరణలో పాల్గొన్నారు.

ఈ నెల 24 లోగా ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాలి

- రాజేంద్రనగర్ ఈఆర్ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఓటర్లందరు ఈ నెల 24వ తేదీ లోగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ ఓ)లు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి బీఎల్ ఓ లకు పాస్ పోర్ట్ సైజు ఫోటో పెట్టి ఇవ్వాలని, అలా ఇచ్చిన వారి పేర్లు మాత్రమే జూలై 31న విడుదల చేసే ఓటరు జాబితా డ్రాఫ్ట్ లో ఉంటాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్వహించిన సమీక్షా సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎన్యుమరేషన్ ఫారాలను (ఈఎఫ్)డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు.జూలై 24 లోగా ఓటర్లనుంచి వచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలన్నింటిని అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని మెల్లిగా పూర్తి చేసి ఇస్తామంటే ఓటరు పేరు త్వరలో వచ్చే డ్రాఫ్ట్ లో ఉండదన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఒక ఈఆర్ఓ,ఏడుగురు ఏఈఆర్ లు,55 మంది వరకు సూపర్వైజర్లు,547 మంది బీఎల్ఓ లు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి తీసుకునే పనిలో ఉన్నారన్నారు.రాజకీయ పార్టీల నుంచి నియమితులైన బీఎల్ఏలు,స్వచ్చంద సంస్థల ప్రతినిధులు,య వజన సంఘాలు ఓటర్లను చైతన్యం చేసి సకాలంలో ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసే విదంగా చూడాలన్నారు.ఇప్పుడు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఇవ్వకపోతే ఆగస్టు లో అన్ని దృవీకరణ పత్రాలు పెట్టి ఫారం 6 సమర్పించాల్సి ఉంటుందని,అలా చేసిన వారి పేరు అక్టోబరు లో వచ్చే తుది ఓటరు జాబితాలో పొందుపరచడం జరుగుతుందన్నారు.అలా కాకుండ ఈ నెల 24లోగా ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తే బాగుంటుందని తెలిపారు.ఇతర సమాచారం కోసం..క్రింద ఇచ్చిన ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.ఏఈఆర్ ఓ ల పేర్లు,ఫోన్ నెంబర్లు..ఎన్ శ్రీనివాస్ రెడ్డి,ఏఈఆర్ఓ (గండిపేట్ తహసీల్దార్)-7995086358,జి లక్ష్మారెడ్డి,ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్,నార్సింగి)-9121529597,బి సురేందర్ రెడ్డి,ఏఈఆర్ ఓ (డిప్యూటీ కమిషనర్,రాజేంద్రనగర్)-8712499 189,బొమ్మ రాములు,ఏఈఆర్ఓ (తహసీల్దార్,రాజేంద్రనగర్)-984990423,మల్లయ్య,ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్,అత్తాపూర్) -6309529286సుమన్ రావు,ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్,శంషాబాద్)-7337336191,అమర్ లింగం గౌడ్,ఏఈఆర్ఓ (తహసీల్దార్,శంషాబాద్)- 9849904287 సంప్రదించాలని కోరారు.

ధర్వల్లిలో అర్ధాంతరంగా నిలిచిన ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం

- ప్రయాణికులు, మహిళల తీవ్ర ఇబ్బందులు

తలకొండపల్లి, నేటి శుభోదయ : ధర్వల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ప్రజా మరుగుదొడ్ల (టాయిలెట్స్) పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వందలాది మంది వచ్చి వెళ్లే పాత బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వ్యాపారులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.గ్రామ ప్రజలు, ప్రయాణికుల అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ చొరవతో ఈ టాయిలెట్ రూమ్స్ నిర్మాణాన్ని మంజూరు చేశారు. పనులు కూడా వేగంగానే ప్రారంభమైనప్పటికీ, గత కొంతకాలంగా ఇవి అర్ధాంతరంగా నిలిచి పోయాయి. సంబంధిత కాంట్రాక్టర్ లేదా అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పనులు ఆగిపోయాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కారణాలు ఏవైనప్పటికీ, పనులు సగానికి పైగా పూర్తయ్యాక ఇలా నిలిపివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ లాంటి రద్దీ ప్రాంతంలో కనీసం మూత్రశాలలు లేకపోవడం దారుణం. మహిళలు బయటకు వెళ్లలేక నరకం చూస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ కార్యదర్శి, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిలిచిపోయిన పనులను పునఃప్రారంభించి త్వరగా పూర్తి చేయాలి."ఈ సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రజా మరుగుదొడ్లను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ధర్వల్లి గ్రామ ప్రజలు మరియు ప్రయాణికులు

కోరుతున్నారు.

అడవి జంతువుల ఆకలి తీర్చేందుకు అద్భుత ముందడుగు

-15 వేల సీడ్ బాల్స్ చల్లేందుకు సిద్ధం

ఖమ్మం, నేటి శుభోదయ : నిజామాబాద్ జిల్లా అన్ని అడవుల్లోని "కోతులు మరియు ఇత ర అడవి జంతువులు అడవిలోనే ఉండాలి" అనే గొప్ప సంకల్పంతో పర్యావరణ ప్రేమికుడు రావూట్ల గ్రీన్ జనార్దన్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అడవులు అంతరించిపోతుండటం, ఆహారం లభించకపోవడంతో అడవి జంతువులు గ్రామాలు, పట్టణాల బాట పడుతున్న తరుణంలో, వాటికి అడవిలోనే పండ్ల చెట్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఈ బృహత్తర బాధ్యతను భుజాన వేసుకున్నారు. నేటి శుభోదయ తో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటికే నా వంతు బాధ్యతగా అడవిలో 5,00,000 (ఐదు లక్షల) పండ్ల విత్తన బంతులను (సీడ్ బాల్స్) మరియు 50 సంచుల విత్తనాలను నిజామాబాద్ జిల్లా అడవుల్లో చల్లడం జరిగింది. తద్వారా అడవి జంతువులకు భవిష్యత్తులో ఆహార కొరత లేకుండా చేసేందుకు పునాది పడింది. ఈ ఏడాది మరో 15 వేల సీడ్ బాల్స్‌గత అనుభవాలు, విజయాల స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా అడవి జంతువుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన 15,000 సీడ్ బాల్స్ (విత్తన బంతులను) అడవిలో చల్లడానికి సర్వం సిద్ధం చేశాము పర్యావరణ ప్రకృతి ప్రేమికులకు పిలుపునిస్తున్నాము "అడవిలో పండ్ల విత్తనాలు నాటుదాం.. అడవి జంతువులకు ఆహారంతో పాటు పర్యావరణ రక్షణకు పాటు పడదాం" అని సదరు పర్యావరణ ప్రేమికుడు పిలుపునిచ్చారు. ఈ వినూత్న ప్రయత్నం పట్ల పలువురు పర్యావరణ విశ్లేషకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రకృతిని కాపాడుకోవడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలి

- **రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి.**
- **విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

షాద్‌నగర్, నేటి శుభోదయ : మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో భాగంగా ఈ రోజు తేది: 10.07.2026న సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గారు దర్యాప్తు నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజా భద్రత, కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలపై పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, ప్రతి కేసులో వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని, నిర్ణీత గడువు లోగా దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. గ్రేవ్ కేసులలో సైంటిఫిక్ ఆధారాలను సేకరించి, నిందితులకు శిక్షపడేలా కృషి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. దర్యాప్తు సందర్భంగా సాంకేతిక లేదా న్యాయపరమైన సందేహాలు తలెత్తినప్పుడు ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారి సమస్యలను శ్రద్ధగా విని, తగిన పరిష్కారం అందిస్తామనే నమ్మకం కల్పించాలని, ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకం పెరగాలంటే స్పందనలో మానవీయ దృక్పథం, పనిలో వేగం, దర్యాప్తులో నిబద్ధత ఉండాలని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో గ్రామ స్థాయిలో సమాచార సేకరణ అత్యంత కీలకమని, ప్రతి గ్రామానికి విలేజ్ పోలీసు అధికారిని నియమించాలని ఎస్‌హెచ్‌వోలకు ఆదేశించారు. ఆయా గ్రామాల్లో రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు ముందస్తు సమాచార సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఆర్థిక నేరాల నివారణకు చేపపట్టిన స్పెషల్ టాస్క్ లో భాగంగా నిరహిస్తున్న వెహికిల్ చెక్కింగ్, నాకాబందీ ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. సబ్ డివిజనల్ పోలీసు అధికారులు తమ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లూ కోల్ట్స్, నైట్ పెట్రోలింగ్ సిబ్బంది పాపిలాన్ పరికరాలను సమర్థంగా వినియోగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్‌ప్రింట్ల సేకరణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.నేరాల నివారణ, నేర దర్యాప్తులో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రతి గ్రామంలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో, ప్రార్థనా స్థలాలు, పరిశ్రమలు, ధాబాలు, పెట్రోల్ బంకులు తదితర కీలక ప్రాంతాల్లో కమ్యూనిటీ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్‌హెచ్‌వోలకు సూచించారు.వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. అలాగే పోలీసు స్టేషన్ల స్థాయిలో కూడా ఉత్తమ పనితీరును కనబరిచిన సిబ్బందిని గుర్తించి ప్రశంసాపత్రాలకు సిఫారసు చేయాలని ఎస్‌హెచ్‌వోలకు సూచించారు.అనంతరం ఎస్‌హెచ్‌వోలకు కేటాయించిన వాహనాల స్థితిగతులను ఎస్పీ పరిశీలిస్తూ., ప్రతి వాహనానికి క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వినియోగానికి సిద్ధంగా ఉంచాలని డ్రైవర్లకు ఆదేశించారు. వాహనాల్లో అవసరమైన ఎమర్జెన్సీ కిట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వాహనాలను పరిశుభ్రంగా ఉంచిన డ్రైవర్లను ప్రత్యేకంగా అభినందిస్తూ రివార్డులను ప్రకటించారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, ఇన్‌స్పెక్టర్లు రమేష్, సదా నాగరాజు, నాగేశ్వర్ రావు, ప్రవీణ్ రెడ్డి, జిల్లా ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో మార్పు

- మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ బి. సుమతి ఐపిఎస్

హైదరాబాద్, నేటి శుభోదయ : చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ బి.సుమతి ఐపిఎస్ అన్నారు. రాజ బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల 15వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం నారాయణగూడ లోని కళాశాల అడిటోరియంలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుత దేవి అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు సుమతి ఐపిఎస్ ముఖ్యఅతిధిగా పాల్గొని 2024 -25 విద్యా సంవత్సరానికి చెందిన 302 మంది విద్యార్థినులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినిగా ప్రారంభమైన తన ప్రయాణం నగర పోలీస్ కమీషనర్ స్థాయికి ఎలా చేరుకుందో వివరిస్తూ విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చారు. నాయకత్వ లక్షణాలు, కరుణ, ప్రజలతో అనుబంధం, సేవాభావం వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మహిళా విద్యాభివృద్ధికి ఆర్ బీవీఆర్ఆర్ మహిళా కళాశాల అందిస్తున్న విశిష్ట సేవలను ఆమె ప్రశంసించారు. హ్యూమానిటీస్, సైన్సెస్, కంప్యూటర్స్, కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బంగారు పతకాలు, ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఓయు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.శశికాంత్, హైదరాబాద్ మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ కె. ముత్యంరెడ్డి, సెక్రెటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ కె.సుదర్శన్ రెడ్డి, కళాశాల పరీక్షల నియంత్రణాధికారి బి. మంజుల, డాక్టర్ ఎం. సుచిత్ర, డాక్టర్ కె.స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

సేవాగుణంలో ధర్మాత్ముడు! సింకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి , నేటి శుభోదయ : ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో.."ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ, చెన్నె వైద్య బృందం చే రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏడవ రోజుకు చేరుకుని విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలను ప్రక్రియను పూర్తి చేసుకుంది,ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.."నా మీద అపారమైన విశ్వాసంతో ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు,ఈ ఏడు రోజులుగా 7,000 మందికిపైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించడం నాకు ఎంతో ఆనందంతో పాటు మరింత బాధ్యతను కూడా గుర్తు చేసింది, ప్రజలు చూపించిన ప్రేమ,ఆదరణ, నమ్మకమే నాకు ముందుకు నడిచే శక్తి,ఈ శిబిరం విజయానికి కారణం ప్రజల ఆశీర్వాదమే,"ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే ఆలోచనతోనే ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించాం,ఒక కుటుంబం కంటి వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న పరిస్థితుల్లో వారికి ఉచితంగా కంటిచూపు అందిస్తే ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుంది,ఒక తల్లి,తండ్రి లేదా వృద్ధుడికి మళ్లీ ప్రపంచాన్ని చూసే అవకాశం కల్పించడం కంటే గొప్ప సేవ మరొకటి ఉండదు,అదే మా లక్ష్యం,"ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నేటితో ముగిసినప్పటికీ,ఆది వారం వరకు కంటి శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగుతాయి,ఎంపికైన ప్రతి ఒక్కరికీ అత్యున్నత ప్రమాణాలతో పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించి, అవసరమైన అద్దాలు, తదుపరి వైద్య సేవలు కూడా అందిస్తాం,"ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆరోగ్యం, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి ప్రతి రంగంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం,ప్రజల సంతోషమే మా విజయానికి కొలమానం,మీ ప్రేమ, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటూ... నిరుపేద ప్రజలకు తనవంతు ప్రయత్నంగా నిర్విరామ సేవలను ముందుకు సాగుతాను" అని పేర్కొన్నారు,(ఏడవ రోజు) వివరాలు..దాదాపు 1,600 మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు.860 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు,590 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు,11 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు,మూడవ రోజు కొనసాగిన శస్త్రచికిత్సల్లో మరో 33 మంది పేషెంట్లకు విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశారు,శిబిరాన్ని సందర్శించిన పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.."సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజా సేవకు కొత్త అర్థాన్ని తీసుకొచ్చారు,నేడు వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ఈ శిబిరానికి తరలివస్తుండటమే ఆయనపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం,నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన కంటి పరీక్షలు, కంటి అద్దాలు, శుక్లాల శస్త్రచికిత్సలు అందించడం నిజంగా అభినందనీయమైన విషయం, సాధారణ ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసి పొందే వైద్య సేవలను వారి గ్రామానికి తీసుకువచ్చి పూర్తిగా ఉచితంగా అందించడం గొప్ప సేవ,"ఏడు రోజులుగా ఒక్కరోజు కూడా విరామం లేకుండా వేలాది మంది ప్రజలకు సేవలు అందిస్తూ, కంటి వెలుగును ప్రసాదిస్తున్న ఈ మహోన్నత కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది,సేవ అంటే కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఉంది, ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో మరిన్ని ఆరోగ్య, విద్య, ఉపాధి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో...మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజేబుర్ రహమాన్ సర్పంచ్ లు రాములమ్మ కుమారుడు వెంకటేష్,ధర్మ,శ్రీనివాస్,మల్లేష్,శేఖర్ యాదవ్,కళ్యాణ్ నాయక్,ఉప సర్పంచ్ లునాయకులు,యాదగిరి,విజయ్ కుమార్, రమేష్ యాదవ్,రమేశ్ నాయక్,సీనియర్ నాయకులుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, విజయ్ కుమార్,రఘు,యాదయ్య,మల్లేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను,భాస్కర్,సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

- ఆర్టీసీ, రవాణా అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ వినతి

హైదరాబాద్, నేటి శుభోదయ : జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ శుక్రవారం జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ, రవాణా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జర్నలిస్టులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు, డిపో మేనేజర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. హుస్నాబాద్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి సునీతాదేవీ లకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులువినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారు ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని బస్ భవన్ లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ఛైర్మెన్ వై.నాగిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని, తెలంగాణ లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నప్పటికీ పేరుకే 1/3 కానీ జర్నలిస్టుల నుంచి 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు ప్రయాణ చార్జీలు భారమవుతుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా(తెలంగాణ ఎర్త్ వైడ్) ఉచిత ప్రయాణం, ఇతర రాష్ట్రాలకు 1/3 రాయితీ సదుపాయం కల్పించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామారావు, పద్మనాభరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వి. రవికుమార్, నాయకులు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.